విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శనివారం 5 ఏప్రిల్ 2025 8 పేజీలు

నేడు భారత ప్రధాన న్యాయమూర్తి రెండు రోజుల తిరుపతి జిల్లా పర్యటనకు రాక

– జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్

విశాలాంధ్ర – తిరుపతి : భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా , ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాగూర్ ఈనెల 5,6 తేదీలలో రెండు రోజులు జిల్లాలో పర్యటించ నున్నారని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ తెలి పారు.భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా ఈనెల 5న మధ్యాహ్నాం 2 గంటలకు తిరుపతి విమానాశ్రయం చేరుకొని తిరుపతి నందు స్వల్ప విశ్రాంతి అనంతరం రాత్రి 8 గంటలకు తిరుమల చేరుకుని రాత్రి బస చేస్తారని, మరుసటి రోజు 06 వ తేదీ ఉదయం సుప్రభాత సేవలో తిరుమల శ్రీవారిని దర్శించుకుంటారని

2

తెలంగాణ ప్రజా ప్రతినిధులకు...

టీటీడీ సిఫార్సు లేఖల కోసం ప్రత్యేక పోర్టల్

- ప్రజాప్రతినిధులు ఇకపై పోర్టల్ ద్వారానే సిఫార్సు లేఖలు
- పోర్టల్‌లో లేని లేఖలను టీటీడీ అంగీకరించదు

విశాలాంధ్ర – తిరుమల కల్చరల్ : తెలంగాణ ప్రజాప్రతినిధులు ఇకపై తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)కి ఇచ్చే సిఫార్సు లేఖల కోసం ప్రత్యేకంగా రూపొందించిన పోర్టల్ ద్వారా లేఖలు పంపించాల్సి ఉంటుంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజాప్రతినిధులు భక్తులకు ఇచ్చే విఐపి బ్రేక్ దర్శనం, రూ. 300 ప్రత్యేక దర్శన టిక్కెట్లకు సంబంధించిన లేఖలన్నీ ఈ పోర్టల్ ద్వారానే సమర్పించాల్సి ఉంటుందని అధికారికంగా ప్రకటించారు. భక్తుల సౌకర్యార్థం తెలంగాణ ప్రభుత్వం ఈ పోర్టల్‌ను ప్రజాప్రతినిధులకు అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇకపై ప్రజాప్రతినిధులు ఈ పోర్టల్ ద్వారానే సిఫార్సు లేఖలను తయారు చేసి, వాటిని సంతకం చేసిన తర్వాత స్కాన్ చేసి అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. అనంతరం భక్తులకు అసలు లేఖను అందజేయవచ్చు. ఈ విధానం ద్వారా ప్రజాప్రతినిధులు ఇచ్చే లేఖలకు ఒక ప్రత్యేకమైన సమర్థమైన విధానం నెలకొంటుందని అధికారులు పేర్కొన్నారు ఈ పోర్టల్‌లో నమోదైన లేఖల వివరాల ప్రకారమే టీటీడీ భక్తులకు దర్శన అనుమతులను మంజూరు చేస్తుందని స్పష్టం చేశారు. పోర్టల్‌లో లేనికాని లేఖలను తిరుమల తిరుపతి దేవస్థానం

2లో

భూగర్భ నీటి మట్టం పెంపునకు చర్యలు

- జిల్లాలో ఎంజిఎన్ఆర్‌జిఎస్ కింద రూ.150కోట్లతో పనులు
- ఎస్‌సి, ఎస్‌టి హ్యాబిటేషన్స్‌లో వంద శాతం సిసి రోడ్ల నిర్మాణం
- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర – చిత్తూరు: జిల్లాలో ఎంజిఎన్ఆర్‌జిఎస్ కింద 2025-26 ఆర్థిక సంవత్స రానికి గానూ రూ.150 కోట్లతో మెటీరియల్ కాంపొనెంట్ పనులను చేపట్టానున్నామని, అభివృద్ధి పనుల మంజూరులో శాసన సభ్యులు, శాసన మండలి సభ్యుల సూచనలు, అభ్యర్థనలను పరిగణలోకి తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా సచివాల యంలోని సమావేశ మందిరంలో 2025-26 ఆర్థిక సంవత్స రానికి గానూ ఎం జి ఎన్ ఆర్ ఈ జిఎస్ కింద చేపట్టనున్న వివిధ అభివృద్ధి కార్య కమాలపై జిల్లా కలెక్టర్ పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ప్రధానంగా ఫారం పాండ్ల నిర్మాణం, సిసి రోడ్ల నిర్మాణం చేపట్టనున్నామని తెలిపారు. 2024-25 ఖరీఫ్ సీజన్ ను అనుసరించి జిల్లాలో 50 శాతం ప్రాంతాలను కరువు ప్రాంతాలుగా గుర్తించడం జరిగిందని, భూగర్భ జల వనరులు జిల్లాలో 50 శాతం మండలాలలో తగ్గడాన్ని గుర్తించామన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఫారం పాండ్ ల నిర్మాణం చేపట్టి భూగర్భ నీటి మట్టాన్ని పెంచడానికి చర్యలు చేపట్టామని, ఇందులో భాగంగా

2

రైతులకు గిట్టుబాటు ధర కల్పించాం

- రైతుల నుంచి 74వేల మెట్రిక్ టన్నులు వరి ధాన్యం కొనుగోలు
- 24గంటల్లోనే రూ.154కోట్లు రైతుల ఖాతాలకు జమ
- రైతుల సంతోషమే కూటమి ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యం
- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

→ 2లో

ఆర్వో ప్లాంట్లు వాడుకలోకి తేవాల్సిందే

– డీఈ సతీష్ కుమార్

– విశాలాంధ్ర కథనానికి స్పందన

విశాలాంధ్ర – వెదురుకుప్పం: గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛ మైన తాగునీరు అందించేం దుకు ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్‌లు తక్షణమే వినియో గంలోకి తీసుకురా వాలని ఆర్డ బ్లుఎస్ డీఈ సతీష్ కుమార్ అన్నారు. ఈనెల 4వ తేదీ "బిందెనీటి పై బారెడు నిర్లక్ష్యం"అనే శీర్షికన వార్త ప్రచురి తమైన విషయం విదితమే. శుక్రవారం ఆర్డబ్ల్యూఎస్ డీఈ సతీష్ కుమార్ వాడుకలో లేని ఆర్వో ప్లాంట్లు సందర్శించారు. ఈ క్రమంలో మాం బేడు,పచ్చి కాపల్లం, తిరుమలయ్య పల్లి, వెదురు కుప్పం, జక్కదన ప్రాంతాల్లో మూతబడి ఉన్న ఆర్వో ప్లాంట్‌లను తెరి పించి యంత్రాల పనితీరు పరిశీలించారు. స్థానిక పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులతో చర్చించారు.

2

visalandhra విశాలాంధ్ర ఎఫెక్ట్ EFFECT

శ్మశాన వాటికలు శుభ్రంగా ఉంచండి

– కమిషనర్ ఎన్.మౌర్య

విశాలాంధ్ర – తిరుపతి : శ్మశాన వాటికలను శుభ్రంగా ఉంచాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశిం చారు. శుక్రవారం ఉదయం బాలాజి కాలని లోని శ్మశాన వాటికను,బాలాజికాలని, ఎల్.ఐ.సి.రోడ్డు, సంస్కృత విద్యాపీఠం,

2లో

తిరుపతి జిల్లా పర్యటన

(మొదటి పేజీ తరువాయి) మధ్యాహ్నం 2.35 గంటలకు రేణిగుంట విమానాశ్రయం నుండి ఢిల్లీ తిరుగు ప్రయాణం కానున్నారని వారు తెలిపారు. ఈ నేపథ్యంలో గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాగూర్ ఈనెల 5న ఉదయం 10.10 గంటలకు తిరుపతి విమానాశ్రయం చేరు కుని రాత్రికి తిరుమలలో బస చేస్తారని, 6వ తేదీ ఉదయం సుప్రభాత సేవలో తిరుమల శ్రీవారిని దర్శించుకుని తిరుగు ప్రయాణం కానున్నారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ హర్షవర్ధన్ రాజుతో కలిసి కలెక్టరేట్ మినీ సమావేశ మందిరం నందు అధికారులకు సూచిస్తూ ప్రోటోకాల్, బందోబస్తు, కాన్వాయ్ ఏర్పాట్లు అన్నీ పక్కాగా ఉండాలని అన్నారు.

ప్రత్యేక పోర్టల్

(మొదటి పేజీ తరువాయి) అంగీకరించదని తెలియజేశారు. ప్రజాప్రతినిధులకు ఈ పోర్టల్‌ను ఎలా ఉపయోగించాలో వివరించే యూజర్ గైడ్ కూడా అందుబాటులో ఉంచినట్లు అధికారులు తెలిపారు. ఈ నిర్ణయం ద్వారా ప్రజలకు మరింత పారదర్శకంగా సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. తెలంగాణ రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు,ఎంపీలు అందరూ ఈ కొత్త విధానాన్ని పాటించాలని ప్రభుత్వ ప్రధానకార్యదర్శివేముల శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు.

ఆర్వో ప్లాంట్లు వాడుకలోకి తేవాల్సిందే

(మొదటి పేజీ తరువాయి) ప్రతి ఆర్వో ప్లాంట్ పనిచేసే విధంగా తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీ అధికారులు చొరవ చూపి ఆర్వో ప్లాంట్ ద్వారా పరిశుభ్రమైన తాగు నీరు అందించాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ గాయత్రి,పంచాయితీ కార్యదర్శు లుప్రసన్న, వెంకటేష్,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

భూగర్భ నీటి మట్టం పెంపునకు చర్యలు

(మొదటి పేజీ తరువాయి) 2025-26 సం.నికి జిల్లాలో 13,000 ఫారం పాండ్ల నిర్మాణం చేపట్టనున్నా మన్నారు. ఒక్కో ఫారం పాండ్ నిర్మాణానికి రూ.40 వేల నుండి రూ.60 వేల వరకు ఖర్చు అవుతు ందని, ఒక ఫారం పాండ్ ద్వారా ఒక లక్ష లీటర్ల నీటిని నిల్వ చేయడంతో పాటు భూగర్భ జల మట్టాన్ని పెంచవచ్చు న్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 3,253 ఫారం పాండ్ల నిర్మాణాలను ప్రారంభించి 1400 ఫారం పాండ్ల నిర్మాణాలను పూర్తి చేశామన్నారు. సిసి రోడ్ల నిర్మాణాలకు సంబంధించి రూ.79 కోట్లతో 1,605 పనులు చేపట్టి ఇప్పటి వరకు1,326 పనులు పూర్తి చేశామని, ఇందుకు సంబంధించి రూ.25 కోట్ల రూపాయల బిల్లులు చెల్లింపు చేయడం జరిగిందన్నారు. చిత్తూరు – వేలూరు, యాదమరి చిత్తూరు రోడ్ పనులు, పలమనేరు నియోజకవర్గంలో బిటి రోడ్ల నిర్మాణం, 25 స్కూల్ కాంపౌండ్ పనులు పురోగతిలో ఉన్నవన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ కింద రూ.150 కోట్లతో బిటి రోడ్లు, సిసి రోడ్లు, కాలువలో పూడికతీత పనులను చేపట్టను న్నామని, దీనితో పాటు ప్రతి ప్రభుత్వ పాఠశాలకు ఒక ఆట స్థలం ఉండాలన్న ఉద్దేశ్యంతో అవసరాన్ని మేరకు రూ.8 లక్షలతో ఆట స్థలం ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అభివృద్ధి పనులు మంజూరుకు ఎంఎల్‌ఏ లు, ఎంఎల్సీల సూచనలు, అభ్యర్థనను పరిగణాలోకి తీసుకోవడం జరుగుతుం దన్నారు. చెరువులకు నీరు చేరే ప్రధాన కాలువలలో పూడికతీత పనులు చేపట్టి వర్షాకాలంలో నీటిని నిలువ చేసే కార్యక్రమం చేపట్టనున్నామన్నారు. ఎస్సి, ఎస్టి హ్యాబిటేషన్స్ లో వంద శాతం సిసి రోడ్ల నిర్మాణం పనులు చేపడతామ న్నారు. చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాద్ రావు ఎంపీ నిధుల ద్వారా జిల్లా వ్యాప్తంగా సుమారు అయిదు కోట్లతో 90 పనులు చెప్పడం జరిగిందని ఇందులో 74 పనులు పూర్తి అయ్యాయని మిగిలిన 16 పనులు వివిధ దశల్లో ఉన్నట్లు చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో డ్వామా పిడి రవికుమార్ పాల్గొన్నారు.

శ్మశాన వాటికలు శుభ్రంగా ఉంచండి

(మొదటి పేజీ తరువాయి) రిజర్వాయర్ కాలని తదితర ప్రాంతాల్లో కార్పొరేటర్లు రామస్వామి వెంకటేష్, నరసింహ ఆచారి, హెల్త్, ఇంజినీరింగ్ అధికారులతో కలసి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని శ్మశాన వాటికలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. అన్ని ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని అన్నారు. రిజర్వాయర్ కాలనిలో వాటర్ ట్యాంక్ ను ఎప్పటికప్పుడు శుభ్రం చేసి పరిశుభ్రమైన నీరు సరఫరా చేయాలని అన్నారు. కుక్కల బెడద ఎక్కువగా ఉందని పిర్యాదులు వస్తున్నాయి పరిష్కరించాలని వెటర్నరీ అధికారిని ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.మధు, ఏసిపి బాలాజి, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.

రైతులకు గిట్టుబాటు ధర కల్పించాం

విశాలాంధ్ర – వెంకటగిరి : రైతులకు గిట్టుబాటు ధర కల్పించి పండించిన ప్రతి బస్తాను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం వెంకటగిరి మండలం యాతలూరు గ్రామం నందు జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు,రైల్వే కోడూరు ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ శ్రీధర్, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, గ్రామ సర్పంచ్ పెంచాలమ్మలతో కలసి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ రైతు సేవ కేంద్రం ద్వారా ధాన్యము కొనుగోలు రబీ సీజన్ 2024 – 25 సంవత్సరానికి సంబంధించి రైతులతో నిర్వహించిన ముఖా ముఖి కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటుగా ప్రతి బస్తాను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ధైర్యంగా ఉండాలన్నారు. రైతుల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని కూటమి ప్రభుత్వం వచ్చిన ఎనిమిది నెలలోనే 7 వేల మంది రైతుల నుంచి 74 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి 154 కోట్లు రైతుల ఖాతాలకు జమ చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి రైతు సంతోషంగా ఉండాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముఖ్య ఉద్దేశం అన్నారు. జిల్లాలో 134 రైతు సేవా కేంద్రాల ద్వారా రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతోందని తెలిపారు. గత ప్రభుత్వం రైతులకు బకాయిలు చెల్లించకుండా పెండింగ్ పెట్టిన 1674 కోట్ల రూపాయల బకాయిలను కూటమి ప్రభుత్వం రైతులకు చెల్లించడం జరిగింది అన్నారు. రైతుల అనుభవాలను, వారి కష్టాలను తెలుసుకొనడానికి యాతలూరు గ్రామానికి రావడం జరిగిందన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వాట్సప్ ద్వారా రైతుల ధాన్యమును కొనుగోలు చేసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం టెక్నాలజీని తీసుకొచ్చిందని, రైతులకు నచ్చిన రైసుమిల్లులకు ధాన్యంను వారు అమ్ముకోవచ్చునని రైతులకు సూచించారు. రైతుల నుండి ధాన్యము కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతులకు డబ్బు చెల్లించడం జరుగుతుందని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, అయితే 24 గంటల్లోనే 90 శాతం మంది రైతులకు జమవుతుందని తెలిపారు. రైతు నుంచి ప్రతి బస్తాని కొనుగోలు చేయడం జరుగుతుందని, రైతులు ధైర్యంగా ఉండాలన్నారు. 17 శాతం తేమ ఉన్ననూ ధాన్యంను కొనుగోలు చేయాలని మిల్లర్ల కు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. గోతాల కొరత వల్ల ఏ రైతు ఇబ్బందులు పడకూడదని ఉద్దేశంతో జిల్లా కు ఐదు లక్షల గోతాలను అందజేయడం జరిగిందన్నారు. రైతుల ఆవేదనను అధికారులు అర్థం చేసుకోవాలన్నారు. అధికారులు కార్యాలయాల్లో కూర్చోకుండా క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల సాధక బాధలు తెలుసుకొని రైతులకు ధైర్యం నూరిపోయాలన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించి రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అధికారులు చూడాలన్నారు. పండించిన ధాన్యాన్ని ఎప్పుడు తీసుకొచ్చినా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులకు కావలసిన ఎరువులు విత్తనాలు సకాలంలో అందజేయడం జరుగుతుందన్నారు. రైతులు రైతు సేవా కేంద్రం లో అమ్మగానే రైతులకు మీరు అమ్మినట్లుగా, మీకు డబ్బులు పడిందని, మీరు సంతోషంగా ఉన్నారా అని మీ ఫోన్ కు మెసేజ్ లు వస్తున్నాయా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులు వస్తున్నాయని, గతంలో రైతులు మిల్లర్ల వద్ద నాలుగైదు రోజులు పడిగాపులు కాచే వారమని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నాలుగు గంటల లోపల మిల్లర్లకు అప్పజెప్పి రైతులు సంతోషంగా వస్తున్నారని రైతులు మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో డిసిఓ లక్ష్మీ, డిఎం సివిల్ సప్లైస్ సుమతీ,మండల తహశీల్దార్, ఎంపిడిఓ మండల స్థాయి వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, పార్టీల నేతలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా టీడీఆర్ బాండ్ల దరఖాస్తుల పరిశీలన, ధ్రువీకరణ

టీడీఆర్ మేళాకు విశేష స్పందన

- కమిషనర్ ఎన్.మౌర్య

విశాలాంధ్ర -తిరుపతి : మాస్టర్ ప్లాన్ రోడ్లలో స్థలాలు కోల్పోయిన వారికి టీడీఆర్ బాండ్ల దరఖాస్తుల ధృవీకరణ జరుగుతోందని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో టిడిఆర్ బాండ్ల దరఖాస్తుల ధ్రువీకరణ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక మేళాను కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఏర్పాటు చేసిన మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణంలో భాగంగా స్థలాలు కోల్పోయిన వారికి త్వరితగతిన టిడిఆర్ బాండ్లు ఇచ్చేందుకు వారం రోజుల పాటు ప్రత్యేక మేళా నిర్వహిస్తున్నామన్నారు. ఈ మేళాకు విశేష స్పందన లభిస్తోందన్నారు. భూములు కోల్పోయిన వారి దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా నమోదు చేస్తున్నామని అన్నారు. అటు తరువాత కమిటీ పరిశీలించి ఎండార్స్మెంట్ ఇస్తామని, తరువాత గిఫ్ట్ డీడ్ ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. గతంలో ఎక్కువ మంది నివాస యోగ్యమైన స్థలాలకు కమర్షియల్ డోర్ నంబర్ తో రిజిస్టర్ చేశారని అన్నారు. అటువంటి వాటిని, సరైన ధృవ పత్రాలు జతపరచని వాటిని షార్ట్ ఫాల్ చేయడం జరిగిందని అన్నారు. వీరందరూ సరైన ధ్రువపత్రాలతో వస్తే ఆన్లైన్ చేయడం జరుగుతుందన్నారు. భూతగాదాలు ఉన్న వాటిని మరోమారు పరిశీలించి నిర్ణయం తీసుకుంటారని అన్నారు. ఈ గిఫ్ట్ డీడ్ చేయించే విషయాలను తిరుపతి, రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ లకు తెలపడం జరిగిందని అన్నారు. మొదటి విడత తొమ్మిది దరఖాస్తులు పరిశీలించగా ఎనిమిది సరైన ధృవ పత్రాలు లేకపోవడంతో షార్ట్ ఫాల్ పెట్టామని అన్నారు. అన్ని దరఖాస్తులు సక్రమంగా ఉండి, వ్యాపార యోగ్యమైన భవనం పోవడంతో జబ్బార్ లే ఔట్ నందు ఒకటి టిడిఆర్ బాండు మాత్రం ఇచ్చామని తెలిపారు. ఈ మేళాను భూములు కోల్పోయిన వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ విద్యుల్లత, అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాసులు పాల్గొని టీడీఆర్ బాండ్ల దరఖాస్తులను పరిశీలించి, మాస్టర్ ప్లాన్ రోడ్ల వారీగా వివరాలు సేకరించారు. టీడీఆర్ బాండ్ల దరఖాస్తుల పరిశీలన, వాలిడేషన్, రిజిస్ట్రేషన్ చేసే విధానంపై వివరించారు. ఈ మేళాలో తిరుపతి, రేణిగుంట సబ్ రిజిస్ట్రార్లు, డీసీపీ మహాపాత్ర, ఏసిపి లు బాలాజి, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

బాబు జగజీవన్ రామ్ 118వ జయంతిని ఘనంగా జరుపుకుందాం

- డాక్టర్ బాబు జగజీవన్ రామ్ మెమోరియల్ ట్రస్ట్ ఫోరం నాయకుల పిలుపు

విశాలాంధ్ర -తిరుపతి : అతి చిన్న వయసులోనే బెంగాల్ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికై ఆనాటి నుండి తిరుగులేని నాయకుడిగా అన్ని పాలక పార్టీల ప్రభుత్వాలలో కీలకమైన కేంద్ర మంత్రిగా పనిచేసిన ఏకైక నాయకుడు బాబు జగజీవన్ రామ్ అని, కార్మిక రక్షణ ప్రణాళిక కమ్యూనికేషన్ల తదితర కీలక శాఖలను నిర్వహించి దేశ అభ్యున్నతికి కృషి చేసిన మహానాయకుడు డాక్టర్ బాబు జగజీవన్ రామ్ అని అలాంటి ఉన్నతమైన నాయకుని 118 వ జయంతిని తిరుపతిలో స్థానిక బైరాగి పట్టెడ లోని జగజీవన్ రామ్ విగ్రహం వద్ద జరుపుకున్నట్లు డాక్టర్ బాబు జగజీవన్ రామ్ మెమోరియల్ ట్రస్ట్ భవన్ కమిటీ నాయకులు నల్లాని బాబు దాసు వెంకటరత్నం తదితరులు పేర్కొన్నారు. తిరుపతి ప్రెస్క్లబ్లో శుక్రవారం ఉదయం జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. శనివారం ఉదయం స్థానిక బైరవ పట్టిలోని జగజీవన్ రామ్ విగ్రహం వద్ద పుష్పాలంకరణ సమర్పించి ఘనంగా నివాళులు సమర్పిస్తామని అనంతరం భవనంలో సమావేశం నిర్వహించడం అంటే తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే మేయర్ ఎంపీ తదితరులు హాజరు కానున్నట్లు వారు తెలియజేశారు. జిల్లాలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ప్రజలతోపాటు అన్ని వర్గాలను కలిసి ప్రజలు హాజరై జగజీవన్ రామ్ జన్మదిన వేడుకలలో ఘనంగా జరుపుకుందామని వారు పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు మోహన్ రాజు మునీంద్ర గురవయ్య నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతి కార్యాలయము, కల్లూరు, పులిచెర్ల

ఆర్.క.నె: 06/2025 తేది: 04-04-2025

సీల్డు టెండరు ప్రకటన

ఇందు మూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా, కల్లూరు గ్రామ పంచాయతికి 2025-26 సంవత్సరమునకు ఈ క్రింద వస్తువుల సరఫరా చేయుటకై తేది: 15-04-2025 గురువారము సాయంత్రము 3:00 గంటలకు గ్రామ పంచాయతి కార్యాలయము నందు సీల్డు టెండర్ను పిలవడమైనది. సదరు తేదిన టెండరుదార్ల సమక్షములో సాయంత్రము 4-00 గంటలకు పంచాయతి కార్యదర్శి వారిచే గాని వారి అనుమతి ఉత్తర్వులు పొందిన వారిచే గాని టెండర్లు తెరవబడును.

వరుస సంఖ్య	సరఫరా చేయవలసిన వస్తువు	టెండరు డిపాజిట్టు
1	విద్యుత్ వీధి పరికరము (కొత్తవీధి లైట్లు మినహా)	5000/-
2	నీటి సరఫరా వస్తువులు	5000/-
3	ప్రజారోగ్య వస్తువులు	5000/-
4	PWS మోటారు రిపేర్లు	5000/-

షరతులు:–

1. టెండరు షెడ్యూల్ రూ. 100/-లు ఒక్కొక్క దానికి వేరుగా చెల్లించవలయును.
2. ఐ.యస్.ఐ మార్కు వస్తువులు మాత్రమే సరఫరా చేయవలయును.
3. జి.యస్.టి. (Firm పేరున) రిజిస్ట్రేషన్ పత్రము సమర్పించవలయును.
4. గ్రామ పంచాయతి నందు అందుబాటులో గల నిధులను బట్టి ప్రాధాన్యతా క్రమములో చెల్లింపు చేయబడును.
5. ఇతర వివరములు కార్యాలయము పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.

(సం/- ఎస్.ఎ.షుకూరు
సర్పంచ్

(సం/- జి. నాగరాజ
పంచాయతి కార్యదర్శి

సేవా సంస్థలకు రాస్ ఆదర్శం కావాలి : డీఎస్పీ శ్రీలత

విశాలాంధ్ర – తిరుపతి రూరల్ : రాష్ట్రీయ సేవా సమితి (రాస్) సేవా నిలయంలో ముందస్తు శ్రీ రామనవమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మహిళా పొదుపు సంఘాల కార్యక్రమంలో విధులను నిర్వహిస్తున్న సిబ్బంది సమక్షంలో నిర్వహించిన కార్యక్రమంలో తిరుపతి, రేణిగుంట, పుత్తూరు, శ్రీకాళహస్తి, తిరుత్తణి, చిన్న గొట్టిగల్లు బ్రాంచెస్ నుంచి సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా విచ్చేసిన మహిళా పోలీస్ డీఎస్పీ శ్రీలత మాట్లా డుతూ " స్వచ్ఛంద సంస్థలకు ఆదర్శంగా రాస్ తన సేవలను నిస్వా ర్థంగా చేస్తున్నారని, ప్రత్యేకించి మహిళలకు రాస్ అందిస్తున్న ఆర్థిక, ఆరోగ్య, వృత్తి శిక్షణలు అందించడం, అలాగే ఆధ్యాత్మిక కార్యక్రమాలు శ్రీరామనవమి వేడుకలను అలాగే ఉగాది పురస్కారాలను అభినందించారు. మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలని, వేసవి సెలవులు రావడం జరుగుతున్నదని పిల్లలతో ఎక్కువ సమయం గడపాలని, మగపిల్లలు, ఆడపిల్లలకు ప్రస్తుత సమాజంలో ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొం టున్నారనే విషయాన్ని తెలియజేసారు. తదుపరి రాస్ ప్రధాన కార్యదర్శి డా. ఎస్. వెంకటరత్నం మాట్లాడుతూ శ్రీరాముని జీవితం అందరికి ఆదర్శం కావాలని, సత్యం, ధర్మం రాజ్యపాలన చేశారని, ఎన్ని కష్టాలు ఎదురువచ్చిన ఎదురొడ్డి నిలబడి విజయం సాధించారని తెలిపారు. తదుపరి నడవలేని వారికి వీల్ చైర్ అందించారు. ఈ పండుగలో వడ పప్పు, పానకం అందరికి పంచారు. ఈ కార్యక్రమంలో రాస్ సంయుక్త కార్యదర్శి మమత, రాస్ అధికారులు బాలాజీ రెడ్డి, రవి, వెంకటేష్, వాణి, నాగేశ్వర్, భార్గవి, వనజ, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

శ్రీ గాయత్రిలో పాదపూజ మహోత్సవం

విశాలాంధ్ర – గూడూరు : గూడూరు పట్టణం లోని శ్రీ గాయత్రి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో తల్లిదండ్రులకి పాదపూజా మహోత్సవం వైభవోపేతంగా నిర్వహించారు. విద్యార్థులు తల్లిదండ్రులకి పాదపూజ చేసి, తల్లిదండ్రుల దగ్గర ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ మన సనాతన ధర్మం లో పాదపూజ, పాదనమస్కారం -తల్లిదండ్రుల చుట్టు ప్రదక్షిణలు చేయడం గొప్ప విశిష్టత కలిగిన మహాకార్యం అన్నారు. విద్యార్దులకు తొలి గురువులు తల్లిదండ్రులు అలాగే విద్యార్థులలో తల్లిదండ్రుల పట్ల ప్రేమ, ఆప్యాయత, బాధ్యత, గౌరవం, కృతజ్ఞతా భావం పెంపొందాలనే సంకల్పంతో ఈ పాదపూజ కార్యక్రమము నిర్వహించామన్నారు. .100మంది పైగా తల్లిదండ్రులు ఈ కార్యక్రమములో పాల్గొన్నారు.. ఈ కార్యక్రమములో ఉపాధ్యాయులు మస్తాన్బీ , సుప్రజ, రజిని, భవాని, సుప్రియ, నసీరా, యామిని, ధనశ్రీ, ఝాన్సీ, సమ్రిన్ , హరిత, ఉమ, జ్యోతి, శ్రీహరి, రఫీ, రాఘవయ్య, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బ్యానర్లు, ఫ్లెక్సీలు పెట్టాలంటే మున్సిపల్ అనుమతి తప్పనిసరి

విశాలాంధ్ర – పుంగనూరు: పట్టణంలోని ప్రధాన కూడలిలో అలాగే రోడ్డుకు ఇరువైపులా గాని ఫ్లెక్సీలు బ్యానర్లు ఏర్పాటు చేయాలంటే తప్పనిసరిగా మున్సిపల్ అనుమతి పొందాలని. కమిషనర్ మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు అటు లేనియెడల ఇష్టం వచ్చినట్లు బ్యానర్లు పెక్సీలు ఏర్పాటు చేస్తే వారిపై మున్సిపల్ చట్టం 1965 ప్రకారం అపరాధ రుసుం వేయడంతో పాటు కేసులు పెట్టడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

ప్రజలకు మేలు జరగాలి

– ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలకు అన్ని విధాలుగా మేలు జరగాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని వేడుకున్నారు. ఆరుద్ర నక్షత్రం పురస్కరించుకుని స్వామి అమ్మవార్లు ఊరందూరు నీలకంఠేశ్వరాలయానికి విచ్చేశారు. అక్కడ స్వామి అమ్మవార్లకు పూజలు నిర్వహించారు. ఈ పూజలకు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి హాజరయ్యారు. స్వామి అమ్మవార్లను దర్శించకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తిని యోజకవర్గ ప్రజలపై స్వామి అమ్మవార్ల కృపా కటాక్షాలు ఎల్లపుడూ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకు లు, ఆలయ అధికారులు, తదితరులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

13న గురుకుల ప్రవేశ పరీక్ష

విశాలాంధ్ర– చిత్తూరు: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లాలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల విద్యాలయాల్లో ఈ విద్యా సంవత్సరానికి 5వ తరగతి, జూనియర్ ఇంటర్మీడియట్ ఇంగ్లీష్ మీడియం లో ప్రవేశ పరీక్షను ఈనెల 13వ తేదీన నిర్వహించనున్నట్లు జిల్లా సమన్వయ అధికారి గీత ఒక ప్రకటన తెలిపారు. గతంలో ఈ ప్రవేశ పరీక్ష నేను ఆరో తేదీన నిర్వహించినట్లు ప్రకటించడం జరిగిందని, అయితే అనివార్య కారణాలవల్ల పరీక్షను 13వ తేదీకి మార్చినట్లు పేర్కొన్నారు. 13 తేదీ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఐదో తరగతికి, మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 4:30 వరకు ఇంటర్మీడియట్ ప్రవేశపరీక్ష కొనసాగుతుందని తెలిపారు. ఇతర సమాచారం కొరకు దగ్గర్లో ఉన్న జిల్లా సమన్వయ అధికారి లేదా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల ప్రధాన ఆచార్యులను సంప్రదించవచ్చునని తెలిపారు.

వక్ఫ్‌బోర్డ్ బిల్లు ఆమోదంపై ముస్లిం నేతలు ఆగ్రహం

విశాలాంధ్ర – పుంగనూరు: పట్టణంలోని వైసిపి మైనార్టీ ముఖ్య నేతలు శుక్రవారం రోజున మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అలీమ్ భాష మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం ముఖ్యంగా బీజేపీ పార్లమెంట్లో రాజ్యసభలో ప్రవేశపెట్టిన బిల్లుకు ఆమోదంకి సహకరించిన టీడీపి, జనసేన, కూటమి నేతలపై విరుచుకు పడడం జరిగింది కేవలం ముస్లిమ్ ఓట్ల కోసం హామీలు ఇచ్చిన ప్రభుత్వాలు, ముస్లిమ్‌ల విధి విధానాలకు వ్యతిరేకంగా ఓట్లు వేయడం దేశంలోనే తొలిసారి జరిగింది, ముస్లిమ్స్ అందరు ఏకమై పార్టీలు వదలి ఏకం కావాలని పిలుపునిచ్చారు. బీజేపీ ప్రభుత్వానికి తగిన శాస్త్రి జరిగాయన్నారు. బీజేపీ ప్రభుత్వం మరియు దానికి సహకరించిన ప్రభుత్వాలు తొందర్లోనే కొట్టుకొని పోతాయన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ అలీమ్ బాషా, అంజుమన్ కమిటీ అధ్యక్షులు సలీం, రాయలసీమ మైనారిటీ సెల్ జోనల్ ఇంచార్జ్ ఫకృద్దీన్ షరీఫ్, జిల్లా మాజీ వక్స్ బోర్డ్ చైర్మన్, ఎండీ రహమతుల్లా, జిల్లా మైనా రిటీ సెల్ అధ్యక్షులు ఖాదర్ బాషా, మునిసిపల్ స్పాక్ ఆఫీసియల్ పర్సన్ ఖిజార్ ఖాన్, మహబూబ్ బాషా, మరియు మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

ఏపీ ప్రభుత్వ సెర్ప్‌తో...

ఫ్లిప్‌కార్ట్ సమర్థ్ కృషి అవగాహన ఒప్పందం

విశాలాంధ్ర – తిరుపతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సొసైటీ ఫర్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ రూరల్ పావర్టీ (సెర్ప్) సహకారంతో భారతదేశపు స్వదేశీ ఇ కామర్స్ మార్కెట్ ప్లేస్ అయిన ఫ్లిప్‌కార్ట్ ఫ్లిప్‌కార్ట్ సమర్థ్ కృషి కార్యక్రమం కింద ఒక వర్క్‌షాప్ నిర్వహించింది. ఈ మేరకు సెర్ప్ ఆంధ్రప్రదేశ్‌తో ఫ్లిప్‌కార్ట్ సమర్థ్ కృషి ఒక అవగాహన ఒప్పందం (ఎంఓయూ) చేసింది. ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ చీఫ్ కార్పొరేట్ అఫైర్స్ ఆఫీసర్ రజనీష్ కుమార్ మాట్లాడుతూ ఈ సదస్సులో రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (ఎఫ్ పీఓలు)కు అవసరమైన మార్కెట్ పరిజ్ఞానం , డిజిటల్ సాధనాలు వారి వ్యాపారాలను విస్తరింపచేయడానికి వ్యూహాలతో సన్నద్ధం చేయడంపై దృష్టి సారించిందన్నారు. ఫ్లిప్‌కార్ట్ ప్రైవేట్ లేబుల్ కిరాణా వ్యాపారానికి సోర్సింగ్ అవకాశాలను కూడా వర్క్‌షాప్ నొక్కి చెప్పిందన్నారు. దీని వలన రైతు లు, వ్యవసాయ వ్యాపారాలు జాతీయ మార్కెట్ అవకాశాలను పొందగలుగు తాయని అన్నారు. ఈ భాగస్వామ్యంలో భాగంగా ఎంఎస్ఎంఈలు, వ్యవసాయ వ్యాపా రాలు, రైతు సంఘాలకు వ్యూహాత్మక మార్కెట్ అనుసంధానిత, ఇ కామర్స్ ఏకీకరణకు తోడ్పా టు అందించడం ద్వారా మద్దతు ఇస్తుందన్నారు. ఈ భాగస్వామ్యం రాష్ట్రంలోని చిన్న వ్యాపారాలు, రైతులకు స్థిరమైన వృద్ధి, జీవనోపాధి కల్పన, ఆర్థిక చేరికను అందించటం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. సాంకేతికత ఆధారిత పరిష్కారాల ద్వారా చిన్న వ్యాపారాలు రైతులకు మద్దతు ఇవ్వడం ఫ్లిప్‌కార్ట్ లక్ష్యంలో అంతర్భాగం అని, తాము దృష్టి సారించిన అత్యంత కీలకమైన ప్రాంతాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటి అన్నారు. సెర్ప్‌తో భాగస్వా మ్యం చేసుకోవడం ద్వారా, వ్యవసాయ వ్యాపారాలు , గ్రామీణ వ్యాపా రులకు అవసర మైన సాధనాలు, పరిజ్ఞానం, డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో వారి పరిధిని విస్తరించడానికి, విజయం సాధించడానికి అవకాశాలనుకల్పించడానికితాముకట్టుబడి ఉన్నామన్నారు.

బోయకొండలో రాహుకాల అభిషేక పూజలు

విశాలాంధ్ర – చౌడేపల్లి : చౌడేపల్లి మండలంలోని ప్రముఖ శక్తి క్షేత్రమైన బోయకొండ గంగమ్మ ఆలయం నందు 10 గంటల 30 నిమిషాల నుండి 12 గంటల వరకు రాహుకాల అభిషేక పూజలు నిర్వహించుట ప్రతి శుక్రవారం ఆనవాయితీగా వస్తున్నది ప్రతి శుక్రవారం ఉచిత అన్నదానం కార్యక్రమం విజయవంతంగా జరుగుతున్నది పూజలో పాల్గొన్న భక్తులు కడప శ్రీనగర్ కాలనీకి చెందిన పి.లక్ష్మీదేవి అమ్మవారికి 50 వేల రూపాయలు ఆలయ ఈవో ఏకాంబరం చేతుల మీదుగా అందజేశారు వారి కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నార ఆలయ పరిసర ప్రాంతాలలో భక్తుల సౌఖ్యరార్ధంగా చలువ పందేళ్లు నిర్మిస్తున్నారు ఆలయానికి వచ్చిన భక్తులకు ఇబ్బంది కలగకుండా తీర్థప్రసాదాలు త్రాగినీరు అందరికీ అందేలా ఆలయ సిబ్బందికి జారీ చేశారు ఈ కార్యక్రమంలో వేద పండితులు గోవర్ధన్ ప్రధాన అర్చకులు గంగిరెడ్డి కృష్ణప్ప సుధాకర్ ప్రసాద్ దాము బాబు చంద్ర రాజన్న హరి వశిష్ట ఆలయ సిబ్బంది రామనాథం కృష్ణారెడ్డి సుధాకర్ రెడ్డి సూరి తాతయ్య విజయ్ కుమార్ ముని రాజా ప్రభాకర ప్రసాద్ రమణ చలపతి మంజునాథ్ భారతి వెంకటాచలపతి తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్న లారీ సీజ్

విశాలాంధ్ర – గుడిపాల : తమిళనాడుకు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీని సీజ్ చేసినట్లు ఎస్ఐ రామ్మోహన్ తెలిపారు ఆయన కథనం మేరకు పోలీసులకు అందిన ముందస్తు సమాచారం మేరకు తమిళనాడు సరిహద్దు ప్రాంతం గొల్లమడుగు ప్రాంతం లో వాహన తనికీలో చిత్తూరు నుండి వేల్లూరుకు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీ రిజిస్ట్రేషన్ 18 నంబర్ టిఎ న్ 18 ఎయు 2228 గల లారీ నందు తరలిస్తుండగా లారీను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు, వివరాలలోకి వెళితే నిందితుడు 1) ఎ. రాజా, వయస్సు: 43 సంవత్సరాలు, ఆనందన్, గెంగా తొట్టి గ్రామం, తిరువ ల్లూరు జిల్లా, 2) ఎం. రాము, వయస్సు: 45 సంవత్సరాలు, మత్తయ్య, మెట్టు పాళ్యం గ్రామం, తమిళనాడు రాష్ట్రం, 3) శరవణ, తిరువళ్లూరు జిల్లా. తమిళనాడు రాష్ట్రానికి చెందిన వారు చిత్తూరు నుండి తమిళనాడు రాష్ట్రానికి చెల్లుబాటు అయ్యే పర్మిట్లు లేదా రసీదులు లేకుండా ఇసుకను రవాణా చేస్తున్నారని ఎస్ఐ రామ్మోహన్ కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నాటు సారా విక్రయిస్తున్న మహిళ అరెస్ట్

విశాలాంధ్ర – చౌడేపల్లి: మండలంలోని దుర్గసముద్రం పంచాయతీ కేతనపల్లి గ్రామంలో గత నెలలుగా నాటు సారా విక్రయాలు జరుగుతున్నాయని స్థానిక చౌడేపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐకి ఫిర్యాదు చేయగా సమాచారం తెలుసుకున్న పోలీస్ సిబ్బంది కేతనపల్లి గ్రామంలో నాగజ్యోతి భర్త శివకుమార్ నాటు సారాను ఐదు లీటర్లు ఇంటిలోనే విక్రయిస్తుండగా స్థానిక పోలీస్ సిబ్బంది పట్టుకున్నారు నాగజ్యోతిని అదుపులోకి తీసుకున్నారు శివకుమార్ పరారీలో ఉన్నాడు తొందరలో నాటు సార విక్రయాలను అరికడతామని శివకుమార్ ని కూడా పట్టుకొని కోర్టుకు అప్పగిస్తామని తెలిపారు

అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తాం: పులివర్తి నాని

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలంలోని మహిళలందరూ యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా సహకారంతో ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మహిళలకు పిలుపునిచ్చారు. అనంతరం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చడమే కాక పంచాయతీని అభివృద్ధి పథంలో తీసుకువెళ్తున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ముందు చూపుతో మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు.చంద్రగిరి నియోజక వర్గంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో మహిళలకు స్వయం ఉపాధి కింద ఉచిత టైలరింగ్,స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో ఉద్యోగాలు,మరెన్నో గొప్ప అవకాశాలు కల్పిస్తూ పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మహిళలను ఆయన కోరారు. ప్రభుత్వం సబ్సిడీ ద్వారా రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి తిరుపతి రూరల్ మండలం పరిధిలోని దుర్గసముద్రంలో సుమారు 6లక్షల 45 వేల రూపాయలతో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పనిముట్లు పంపిణీ చేసిందని,గత ఐదు సంవత్సరాలలో వైసీపీ ప్రభుత్వం వ్యవసాయ శాఖను,రైతులను గాలికి వదిలేసిందని ఎమ్మెల్యే అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులను ఆదుకుంటున్నరని చెప్పడానికి ఇది ఒక నిదర్శనం అన్నారు.చంద్రగిరి నియోజకవర్గంలో రైతులు పడుతున్న కష్టాలను అసెంబ్లీ సాక్షిగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చమ నాయుడు దృష్టికి తీసుకువెళ్లినట్లు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని రైతులకు తెలిపారు.రైతు కుటుంబం నుండి ఉన్నత స్థాయికి ఎదిగిన మహోన్నత వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని,నేను కూడా రైతు కుటుంబాన్ని వచ్చిన వ్యక్తినని.. రైతుల కష్టాలు నాకు తెలుసు అని ఎమ్మెల్యే పులివర్తి నాని చెప్పారు.ప్రకృతి వ్యవసాయంతోనే రైతులకు మేలు చేకూరుతుందని... ప్రతి ఒక రైతు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని ఎమ్మెల్యే పిలుపు నిచ్చారు.చంద్రగిరి నియోజక వర్గానికి సుమారు 50లక్షల రూపాయలు వ్యవసాయ పనిముట్లు కోసం మంజూరు చేసిన జిల్లా అధికార యంత్రాంగానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.పార్టీలకు అతీతంగా మండలంలోని రైతులందరికీ పనిముట్లు పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు.

ఘనంగా పెన్షనర్స్ డే

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: పట్టణంలోని చెంచులక్ష్మి కాలనీ వద్ద ఉన్న పెన్షనర్స్ భవనంలో శుక్రవారం పెన్షనర్స్ డే ను రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు వెంకయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి చాగనం ట్రష్టి మరియు చైర్మన్ చాగనం గౌరీ శంకర్షరవు పాల్గొని ఆయన మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు మించిన మహాభాగ్యం లేదన్నారు. రిటైర్డ్ ఉద్యోగులు సంఘం నిర్వహిస్తున్న కార్యక్రమాలను సేవలను అభినందించారు. అనంతరం రిటైర్డ్ ఉద్యోగుల సంఘం చేస్తున్న సేవలను 50 వేల రూపాయలు విరాళాలండి పెన్షనర్స్ అధ్యక్షులు వెంకయ్య అందించారు. మా సేవా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తర్వాత రిటైర్డ్ ఉద్యోగుల రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పెన్షనర్స్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సభాముఖంగా డిమాండ్ చేశారు. 12వ పిఆర్సి ఏర్పాటు చేయాలన్నారు. ఐ ఆర్ వెంటనే ప్రకటించాలన్నారు. పెండింగ్లో ఉన్న డి.ఏ లను అరియర్స్ బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. రహిత నగదు రహిత వైద్య చికిత్సలను అన్ని కార్పోరేట్ హాస్పిటల్స్ లో అవకాశం కల్పించాలన్నారు. తగ్గించిన అదనపు పెన్షన్లను యధావిధిగా 10 15% ఇవ్వాలన్నారు. పెన్షనర్స్ డే సందర్భంగా కార్యక్రమానికి మాజీ పాలకమండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు స్వామి అమ్మ వార్ల చిత్రపటాలను బహుకరించారు. 25 మందికి సన్మానించి జ్ఞాపకలను బహుకరించారు. జిల్లా రాష్ట్ర నాయకులకు కూడా సాలు వలతో సన్మానించారుఈ కార్యక్రమంలో పెన్షనర్స్ సంఘ సహాయ అధ్యక్షులు పురుషోత్తం గౌడ్, ప్రధాన కార్యదర్శి పివి ప్రసాద్, కోశాధికారి వెంకటరమణయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారా యణ, రాష్ట్ర సహాయ అధ్యక్షులు గురు రాజారావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు జయ రామనాయుడు, మహబూబ్ బాషా, కోశాధికారి సిద్దయ్య, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్, జేఏసీ చైర్మన్ చెంచురత్నం, ముఖ్య అతిథులు జిల్లా కార్యవర్గ సభ్యులు కార్యదర్శి వెంకటేశ్వర్లు, చెంగల్ రాయులు, చంద్రశేఖర్లు, రిటైర్డ్ ఉద్యోగులు అన్ని శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

రాయితీపై రైతులకు పనిముట్లు

విశాలాంధ్ర - గంగవరం : రైతులకు ప్రభుత్వం రాయితీ పై పనిముట్లు పంపిణీ చేస్తున్నట్లు వ్యవసాయ అధికారిని హేమలత తెలిపారు. ప్రస్తుతం వ్యవసాయ శాఖలో స్మము పథకం క్రింద పనిముట్లు అందుబాటులో ఉన్నాయి. ట్రాక్టర్ పనిముట్లు సబ్సిడీలో అందుబాటులో ఉన్నాయని ,స్ప్రేయర్ కు సబ్సిడీ అందుబాటులో ఉంది. పరికరాలు కావాల్సిన రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రం నందు సంప్రదించాలని కోరారు.

నాదెండ్ల మనోహర్‌కు ఘనస్వాగతం

విశాలాంధ్ర - రేణిగుంట: రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయంలో శుక్రవారం నాడు ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖ మంత్రి, జనసేన పార్టీ పి.ఎ .సి చైర్మన్ నాదెండ్ల మనోహర్ కు ఘన స్వాగతం లభించింది. అనంతరం రోడ్డు మార్గం ద్వారా వెంకటగిరి కి బయలుదేరి వెళ్లారు. స్వాగతం పలికిన వారిలో నాయకులుకావలిశివకుమార్,భాగ్యలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగ విరుద్ధం

- డిసిసి అధ్యక్షులు పోటుగారి భాస్కర్

విశాలాంధ్ర- వెదురు కుప్పం: వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగ విరుద్ధమని చిత్తూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోటుగారి భాస్కర్ ఎద్దేవా చేశారు.ఈ సందర్భంగా శుక్రవారం పోటుగారి భాస్కర్ విలేకరులతో మాట్లాడుతూ ఈ బిల్లు రాజ్యాంగంలోని నిబంధనలను నీరుగార్చే విధంగానూ,మైనారిటీలను కించపరిచే విధంగానూ ఉందని విమర్శించారు.వారికి రాజ్యాంగం కల్పించిన హక్కులను తొలగించే విధంగా ఉందని అన్నారు.ఈ బిల్లు విషయంలో ప్రతిపక్షాల సూచనలను ఎన్డిఏ ప్రభుత్వం బేఖాతరు చేసిందని ఆరోపించారు. దేశ లౌకిక ప్రతిష్టతను దెబ్బతీసారని అన్నారు.మన రాష్ట్రంలోని ఎంపీలు మంత్రులు బిజెపికి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని అన్నారు.బిజెపి పార్టీ పరమత ద్వేషిగా చరిత్రలో నిలిచిపోతుందని విమర్శించారు.మన రాష్ట్రంలోని టిడిపి జనసేన పార్టీలు ముస్లిం ద్రోహులుగా మిగిలిపోతారని అన్నారు.చంద్రబాబు నాయుడుకి, పవన్ కళ్యాణ్ కి వక్ఫ్ సవరణ బిల్లుపై ఉన్న మోజు ప్రత్యేక హోదాపై ఎందుకు లేదని ప్రశ్నించారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీలకు గుణపాఠం నేర్పుతారని అన్నారు.

రేపటి నుంచి తపాలా జాతీయ మహాసభలు

ప్రైవేటీకరణ ప్రయత్నాలు మానుకోవాలి - సభల్లో తపాలా ఉద్యోగుల సమస్యలపై చర్చ

కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరికి నిరసగా సమ్మెపై నిర్ణయం

శ్రీకాళహస్తి తపాలా ఉద్యోగుల సంఘ నేతలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలో ఈ నెల 6వ తేదీ నుంచి 8వ తేదీవరకు అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం పోస్ట్ మెన్, ఎంటీఎస్ రాష్ట్ర శాఖ మహాసభలు శ్రీకాళహస్తిలో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం స్థానిక రిసెప్షన్ కమిటీ వర్కింగ్ ప్రెసిండెంట్ కె.మురళీ, ప్రధాన కార్యదర్శి బి.శ్రీధర్ బాబు తెలిపారు. పట్టణంలోని మహేష్ కళ్యాణ్ సదన్ లో ఈ మహాసభలు జరుగనున్నట్లు చెప్పారు. శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ లో శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ఇక్కడ నిర్వహిస్తున్న మహాసభలకు అత్యంత ప్రాధాన్యత సంతరించుకుందన్నారు. అఖిల భాతర తపాలా సంఘానికి సంబంధించిన ప్రముఖ నాయకులు ఈ సభలకు విచ్చేస్తున్న నేపథ్యంలో పలు కీలక అంశాలపై చర్చించి భవిష్యత్తు ప్రణాళికలను రూపొందించే అవకాశం ఉండడం ఆ ప్రాధాన్యతకు కారణంగా పేర్కొన్నారు. తపాలా శాఖను ప్రైవేటీకరణ చేయడానికి కేంద్ర ప్రభుత్వం 2014 నుంచి ప్రయత్నాలు చేస్తోందన్నారు. అందులో భాగంగా మాజీ క్యాబినేట్ కార్యదర్శి టీఎస్ఆర్ సుబ్రహ్మణ్యం నేతృత్వంలో టాస్క్ ఫోర్స్ కమిటీని కూడా వేసిందన్నారు. లాభదాయకమైన పోస్టల్ సేవింగ్స్ బ్యాంక్, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, స్పీడ్ పోస్ట్, పార్సిల్ వంటి విభాగాలను కార్పొరేట్ చేయడానికి ప్రత్యేక విభాగాలను నియమించినట్లు తెలిపారు. దీనిని వ్యతిరేకిస్తూ ఎన్ఎఫ్ పీఈ, అనుబంధ సంఘాలు సమ్మె చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే కరోనా కాలంలో రైతులు నిర్వహించిన సమ్మెకు మద్దతు తెలిపి వారికి ఆర్థిక సహాయం అందించారనే నెపంతో ఎన్ఎఫ్ పీఈ గుర్తింపును రద్దు చేసిందన్నారు. దీనిపై జార్ఖండ్ హైకోర్టు స్టే ఇచ్చినా అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని చెప్పారు. ఇదివరకు ఎప్పుడూ లేనివిధంగా అధికారులు, ఉద్యుగులపై పనిభారం పెంచుతూ టార్గెట్లను విధిస్తూ వేదింపులకు గురిచేస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా పలు రకాలుగా ఉద్యోగులను వేదింపులకు గురిచేస్తూ రావాల్సిన రాయితీలను రాకుండా నిలిపివేస్తున్నారని చెప్పారు. తపాలా ప్రైవేటీకరణలో భాగంగా పీవోఎస్ బీ ఖాతాలను ఐపీపీబీకి మళ్లించడం ద్వారా చిన్న మొత్తాల పొదుపు విభాగం పూర్తిగా ప్రైవేటు వ్యక్తుల చేతిలో వెళ్లే అవకాశం ఉందని తెలిపారు. ఈ ప్రయత్నాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే మానుకుని తపాలా ఉద్యోగుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో నెలకొన్న అన్నిరకాల సమస్యలపై ఈ మహాసభల్లో సుధీర్ఘంగా చర్చించి భవిష్యత్తు ప్రణాళికలను రూపొందించనున్నట్లు చెప్పారు. అలాగే తపాలా ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ సమ్మెకు వెళ్లడానికి ఈ సభల్లో నిర్ణయం తీసుకోనున్నట్లు వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తపాలా ఉద్యోగుల సంఘం రిసెప్షన్ కమిటీ చైర్మన్ ఖుర్షిద్ బేగం, వర్కింగ్ ప్రెసిడెంట్ మదన్ మోహన్ రెడ్డి, ఏఐపీఈయూ గ్రూప్ సీ తిరుపతి డివిజన్ అధ్యక్షులు వై.శేషాద్రి, కార్యదర్శి మధుబాబు, శ్రీకాళహస్తి బ్రాంచి కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు, ఏఐజీడీఎస్ యూ డివిజన్ కార్యదర్శి కె.నాగయ్య, నాయకులు కిషోర్, రూపేష్, మునస్వామి నాయక్, కిరణ్ కుమార్, సత్యనారాయణ, బాలాజీ ఆర్ముగం తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ప్రారంభమైన శ్రీరామనవమి ఉత్సవాలు

విశాలాంధ్ర - కార్వేటినగరం: టీటీడీ అనుసందానంలో ఉన్న శ్రీసంతాన వేణుగోపాలస్వామి ఆలయ ఆవరణంలో వెలసి ఉన్న శ్రీసీతా కోదండరాముల స్వామివారి ఆలయంలో శ్రీరామ నవమి ఉత్సవాలు శుక్రవారం అత్యంత వైభవంగా ప్రారంభ మైయింది. ఈ సందర్భంగా వేకువ జామున స్వామివారిని సుప్రభాతసేవతో మేల్కొలిపి మూలవిరాట్కు శుద్ధి, తోమాల, కొలువు, పంచాంగ శ్రవణ, అర్చన వంటి నిత్యకైంకర్యాలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని పట్టు వస్త్ర సుగంధ భరిత పుష్పమాలికలు విశేష ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం 9.30 నుంచి 10.30 గంటల వరకు వేదపండితులు వేద మంత్రాల నడుమ చందనం, పాలు, పెరుగు, తేనే, నారికేళీ జలాలు వంటి సుగంధ ద్రవ్యాలతో స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఉత్సవర్ల సమర్పణ అనంతరం భక్తులకు సర్వదర్శనం కల్పించారు. సాయంత్రం స్వామివార్లను తిరుచి వాహనంపై ప్రతిష్టించి ఊజంల్ మండపానికి వేంచేసి సాయంత్రం 5.30 గంటల నుంచి 6.30 గంటల వరకు స్వామివారిని ఆలయ ఆవరణంలో ఉన్న ఊజంల్ సేవలో కొలువు దీర్చి వేద పండితులు వేదమంత్రాల నడుమ అత్య వైభవంగా ఊజంల్సేవ నిర్వహించారు.అనంతరం సీతా కోధండరాముల వారిని పట్టు వస్త్ర, సుగంధభరిత పుష్పమాలికలు, విశేష ఆభరణాలతో సుందరంగా అలంకరించి 6.30 నుంచి 8.30 వరకు గ్రామ వీధుల్లో మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా ఊరేగించారు. భక్తులు ఇంటింటా కర్పూర హారతులు పట్టి మొక్కులు తీర్చుకున్నారు. తిరువీధి ఉత్సవం అనంతరం ఆలయానికి చేరుకున్న స్వామివారిని ఏకాంత సేవలో పవళింప జేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి సురేష్కుమార్, వేదపండితులు, టీటీడీ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా ఆవిష్కర్ - 2025

విశాలాంధ్ర-రేణిగుంట: శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాలలో ఆవిష్కర్ - 2025 ను మన్నెం అరవిందుకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రేణిగుంట మండలం కరకంబాడి - తిరుపతి రహదారి శ్రీరామ ఇంజనీరింగ్ కాలేజ్ లో శుక్రవారం విద్యార్థుల జాతీయ స్థాయి సాంకేతిక సదస్సు "ఆవిష్కర్-2025" ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తిరుపతి మరియు జె ఎన్ టి యూ పరిధి లోని వివిధ ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన సివిల్, ఈ ఈ ఈ,ఈ సి ఈ, మెకానికల్,సి యస్ ఈ, ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్,సైన్స్ మరియు మేనేజ్మెంట్ చదువుతున్న విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథి గా గాదంకి,ఎన్ ఏ ఆర్ ల్ లో సైంటిస్ట్ గా పనిచేస్తున్న సి. మునిరాజులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతమున్న శాస్త్ర సాంకేతిక రంగంలో జరుగుతున్న మార్పులు గురించి విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు.అనంతరం కళాశాల చైర్మన్ మన్నెం.రామిరెడ్డి మాట్లాడుతూ రీసెర్చ్ చెయ్యటానికి కళాశాల లో అనేక వనరులు ఉన్నాయని విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని అనేక కొత్తవాటిని ఆవిష్కరించాలని తెలిపారు.అనంతరం విద్యార్థులు పేపర్ మరియు పోస్టర్ ప్రెజెంటేషన్ మరియు టెక్నికల్ క్విజ్ లో పాల్గొన్నారు. ఈ పోటీల్లో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.జయచంద్ర బహుమతి ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ మన్నెం.రామసుబ్బారెడ్డి గారు, డైరెక్టర్ మన్నెం. అరవిందుకుమార్ రెడ్డి , వైస్-ప్రిన్సిపాల్ డా.ఎన్. వాసు, ప్రోగ్రాం నిర్వాహకులు డా.బి.త్రివిక్రమ్, డా.కె. స్వప్నసుధ, వివిధ విభాగాధిపతులు మరియు విద్యార్థులు పాల్గొనారు.

ప్రకృతి వ్యవసాయం చేయడంలో మహిళలు చొరవ చూపాలి

విశాలాంధ్ర - పాకాల: ప్రకృతి వ్యవసా యం చేయడంలో మహిళలు చొరవ చూపా లని ఉద్యానవన శాఖ అధికారిణి శైలజ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రం లోని మండల సమాఖ్య కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యానవన శాఖ అధికారిణి శైలజ మాట్లా డుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా సమా జానికి విషరహిత ఆహారాన్ని అందించ డానికి వీలవుతుందన్నారు. రాబోయే ఖరీఫ్ సీజన్లో సాగు చేసే పంటల కోసం యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ పొలంలో 20 నుంచి 30 రకాల విత్తనాలను నాటుకోవాలన్నారు. భూమిలో 365 రోజులు తేమ ఉండేలా భూమి కప్పి ఉండే విధంగా చూసుకోవా లన్నారు. తద్వారా భూమిలోని సూక్ష్మజీవు లు మృతి చెందకుండా మొక్కలకు పోషకా లు పుష్కలంగా అంది పంట దిగుబడి పెరగడం జరుగుతుందని సూచించారు. దీని ద్వారా వ్యవసాయం లాభసాటిగా ఉం డటమే కాకుండా విష రహిత ఆహారాన్ని ఉత్పత్తి చేసే వీలు కలుగుతుందని తెలిపా రు. మండల వ్యవసాయ అధికారిణి పు ష్పావతి మాట్లాడుతూ మహిళా సంఘాల ద్వారా ప్రకృతి వ్యవసాయం విజయవంతం గా ముందుకు సాగుతుందని రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు భావించ డంతో రాష్ట్ర ప్రభుత్వం మహిళలను ప్రోత్స హించే విధంగా ఈ కార్యక్రమాన్ని రూపొం దించిందని మహిళలపై ఉంచుకున్న నమ్మ కాన్ని వమ్ము చేయకుండా ప్రతి ఒక్కమ హిళా ప్రకృతి వ్యవసాయం కొనసాగించా లన్నారు. అందరూ ప్రకృతి వ్యవసాయం ఆచరించి ఆరోగ్యకరమైన ఆహారం ఉత్పత్తి చేసి తోటి రైతులకు ఆదర్శవంతంగా ఉం డాలని కోరారు. ఏపీఎం మోహన్, ఏపీఓ అశారాణి, సిఆర్పి రాధా కృష్ణారెడ్డి, ఎస్ ఆర్పి భానుమూర్తి, సిసిలు, విఒ లీడర్లు, సంఘమిత్రలు, రైతులు పాల్గొన్నారు.

విక్రమ్ నెక్స్ జెన్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: పట్టణానికి చెందిన విక్రమ్ నెక్స్ జెన్ విద్యార్థులు ప్రతిభ చూపారు. జాతీయస్థాయి సైన్స్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్, యూనిఫైడ్ ఇంటర్నేషనల్ మ్యాథమెటిక్ ఒలంపి యాడ్లో 2 నుంచి 8వ తరగతి వరకు విద్యార్థులు పాల్గొన్నారు. అందులో 23మందికి బంగారు పతకాలు, ఐదుగురికి నగదు బహుమతి, ఆరుగురు పుస్తక బహుమతి సాధించారు. వీరిని శుక్రవారం కరస్పాండెంట్మునిలక్ష్మి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉమాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే చర్యలు

- సి.ఐ సుదర్శన ప్రసాద్

విశాలాంధ్ర - పాకాల: పాకాల పోలీస్ సర్కిల్ పరిధిలో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ సుదర్శన ప్రసాద్ హెచ్చరించారు. శుక్రవారం పాకాల దినసరి కూరగాయల మార్కెట్ పరిసరా లలో రాత్రివేళ ల్లో మద్యం సేవించడాన్ని గుర్తించి న పోలీసులు సి.ఐ సుదర్శన్ ప్రసాద్ పర్యవేక్షణలో పంచాయతీ కార్మికులతో శుభ్రం చేయించి మద్యం సేవించి రాదంటూ సూచిక బోర్డు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పాకాల సి.ఐ సుదర్శన్ ప్రసాద్ మాట్లాడుతూ బహి రంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కొంతమంది ఆకతాయిలు బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తూ అసాంఘిక చర్యలకు పాల్పడుతున్నట్లు ఫిర్యాదులు రావడంతో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు తాయిలు బహిరంగంగా మద్యం సేవిస్తున్న ప్రదేశాలను పరిశీలించి శుభ్రం చేయించామని పేర్కొన్నారు. దినసరి కూరగాయల మార్కెట్ సమీప ప్రదేశంలో పంచాయతీ సిబ్బందితో కలిసి కంప చెట్లను,ముండ్ల పొదలను శుభ్రం చేసి అక్కడ పెక్సీలను ఏర్పాటు చేసి హెచ్చరికలను జారీ చేశామని తెలియజేశారు. సిబ్బంది రవి, శీను, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి: ఏపీఎం సుధారాణి

విశాలాంధ్ర - గుడిపాల: గుడిపాల మండ లంలో శుక్రవారం మహిళల మరకలకుప్పం, వసంతాపురం వివో సమావేశం సమావేశం జరిగింది ఇందులో ఏపీఎం సుధారాణి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబా బు నాయుడు మహిళల ఆర్థిక అభివృద్ధికి తొలి బీజం వేశారని గుర్తు చేశారు అప్పటి వరకు వంటింటికి మాత్రమే పరిమితమైన మహిళలును నారా చంద్రబాబు నాయుడు ఆలోచన మేరకు ప్రస్తుతం మహారాణులుగా వెలుగొందుతున్నారని ఆమె అన్నారు. సిఐఎఫ్ లోన్లు ఎమ్మెన్ లోన్లు శ్రీనిధి, అన్నింటిలోనూ ముందంజలో ఉన్నామని బ్యాంకులు గ్రామ సమాఖ్యలు మండల సమాఖ్యలో తీసుకున్న రుణాలను ఎప్పటిక ప్పుడు చెల్లించి ఇతరులకు సాయం చేయా లని ఈ సందర్భంగా ఆమె అన్నారు, ఈ కార్యక్రమంలో ఏపీఎం సుధారాణి, సిసి లోకనాథ రెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

నవోదయ సీటు సాధించిన పెండేరివారిపల్లి విద్యార్థిని

విశాలాంధ్ర - వెంకటగిరి: మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, పెండేరివారిపల్లి, బాలా యపల్లి మండలంలో ఐదవ తరగతి చదువుతున్న తిరుమలశెట్టి విష్ణురేఖ 2025 -26 నవోదయ పరీక్ష నందు ఉత్తీర్ణత సాధిం చి సీటు పొందడం జరిగిందని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి బాలాజీ రాజా తెలిపేశారు. మా విద్యార్థిని ఈ ఘనత సాధించుటకు సహకరించిన మన బాలాయ పల్లి మండల విద్యాశాఖ అధికారులు వెంక టేశ్వర్లు, ప్రదీప్ కుమార్ సార్మన కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు తిరుమలశెట్టి వెంక టరమణయ్య, పాఠశాల సహోపాధ్యాయిని భారతి, విద్యార్థిని తల్లి తండ్రులకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

రాష్ట్ర యాదవ అభివృద్ధి, సంక్షేమ సంఘం చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన నరసింహ యాదవ్

- ఘనంగా స్వాగతం పలికిన జనసేన పార్టీ కార్పొరేటర్లు

విశాలాంధ్ర - తిరుపతి: ఆంధ్ర రాష్ట్ర యాదవ అభివృద్ధి, సంక్షేమ సంఘం చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన నరసింహ యాదవ్ కి ఘనంగా స్వాగతం పలికిన జనసేన పార్టీ కార్పొరేటర్లు ఎస్కే బాబు, పొన్నాల చంద్ర, సికె రవి, సికె రేవతి, దూది శివ, దూది కుమారి, తిరుతని వేణుగోపాల్, తిరుతని శైలజ, యాదవ్ కృష్ణ, కల్పనా యాదవ్, వరికుంట నారాయ ణ, కుడితి సుబ్రహ్మణ్యం, నరసింహ చారి, నరేంద్ర, బాలిశెట్టి కిషోర్, టిడిపి, జనసేన నాయకులు బుడం గుంట్ల కుమార్, గురవ య్య, కృష్ణయ్య, నల్లని బాలాజీ, ఆముదాల తులసి, మానరపు గోపీ, కారుమంచి మధు, అర్జున, మల్లెపల్లి మోహన్, ఆది, కుమార్ లక్ష్మీపురం, కోదండ, సూరి, చరణ్, గణేష్, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి మండల కేంద్రంలో వర్షం

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి: మండలంలో శు క్రవారం ఒక మోస్తరు వర్షం కురిసింది. ఈ వర్షం వల్ల కుంటలలో నీరు నిలిచింది. వేసవికాలంలో వర్షం కురవడంతో వాతావరణం చల్లగా మారింది ఈ వర్షానికి గొడ్డు గోదాలకు గడ్డి మొలుస్తుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అడవిలోని చెట్లకు కూడా వర్షం వల్ల లాభం చేకూరుతుంది. ఇన్ని రోజులు అడవిలో నీరు లేక వన్యమృగాలు నీళ్ల కోసం పల్లెలకు సమీపంలోని పొలాల వద్దకు వచ్చేవి,కొన్ని రోజుల వరకు వాటికి కష్టం తీరినట్లుంది.

సబ్‌జైలు సందర్శన

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎంఎస్ భారతి సందర్శించారు. పరిసరాలు, వంట గది, జైలు గదులు, స్టోర్‌రూంను పరిశీలించారు. అనంతరం ఖైదీలను చట్టాలపై అవగాహన కల్పించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఏదైనా సమస్య ఉంటే అర్జీ రూపంలో ఇస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అంతకు ముందు శ్రీకాళహస్తి న్యాయస్థాన ఆవరణంలో న్యాయవాదులు, పోలీసులు, పారాలీగల్‌వాలంటీర్లతో సమావేశం నిర్వహించారు. మే 10న జరిగే జాతీయ లోక్ అదాలత్ విజయవంతానికి కృషి చేయాలన్నారు.

మండల అభివృద్ధికి సహకరిస్తాం

- జెడ్పిటిసి సభ్యులు సుకుమార్

విశాలాంధ్ర - వెదురుకుప్పం: మండల అభివృద్ధికి అన్నివిధాలా సహాయ సహకారా లు అందిస్తామని జెడ్పిటిసి సభ్యులు సుకు మార్ అన్నారు.శుక్రవారం ఎంపిడివో గా ఇంచార్జి బాధ్యతలు చేపట్టిన పురుషోత్తం ను దుశ్శాలువాతో సత్కరించారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో తలెత్తు తున్న తాగునీటి సమస్య పరిష్కారానికి మె ుదటి ప్రాధాన్యత కల్పించి చర్యలు చేపట్టాల న్నారు. పారిశుద్ధ్యం,వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాలు కల్పించడం లో తమ వంతు సహాయసహకారాలు అందిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖాధికారి మహేశ్వరరావు,ఏవో నాగమణి, అర్డబ్ల్యూఎస్ ఎఈ ద్రాక్షాయని, కంప్యూటర్ ఆపరేటర్ వెంకటరెడ్డి పాల్గొన్నారు.

ఇది రైతు ప్రభుత్వం - ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: తమ ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వ్యవసాయ యాంత్రీకరణ పథకం 2024 - 25 కింద వ్యవసాయ పనిముట్లను సబ్సిడీ కింద రైతులకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిత్యం రైతుల అభివృద్ధి కోసం ఎంతో పాటుపడుతున్నారన్నారు. గత ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేసిందని తెలిపారు. గతంలో తమ ప్రభుత్వం ఉన్న సమయంలో రైతులకు సబ్సిడీ కింద వ్యవసాయ పనిముట్లను అందజేసినట్లు వివరించారు. అనంతరం వచ్చిన వైసీపీ ప్రభుత్వం దానిని మూలన పెట్టిందన్నారు. దీంతో వ్యవసాయం కుంటుపడిందని చెప్పారు. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రైతులకు మేలు చేసే పథకాలను ప్రవేశపెట్టినట్లు చెప్పారు. అనంతరం రైతులకు వ్యవసాయ పనిముట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చెంచయ్య

నాయుడు, తాటిపర్తి ఈశ్వరరెడ్డి, మునిరాజానాయుడు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర బిసి కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహయాదవ్‌ను సన్మానించిన డాక్టర్ గుమ్మిడిపూడి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ ఛైర్మన్ నియమితులైన గొల్ల నరసింహ యాదవ్‌ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ గుమ్మిడిపూడి దశరదా చారి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి, అభినందనలు తెలియజేశారు. తిరుపతి పట్టణంలోని నరసింహ యాదవ్ గృహంలో వారిని కలిసి వారు రాష్ట్ర యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ అయిన శుభ సందర్భంగా వారికి శాలువా కప్పి సన్మానం చేశారు. వారికి రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని జిల్లాలలోని యాదవులకు అదే విధంగా ఇతర కార్పొరేషన్ల అభివృద్ధికి బీసీలకు కూడా న్యాయం చేసే విధంగా చూడాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ ఆర్గనైజన్స్ సెక్రటరీ అయినటువంటి వజ్రం కిషోర్ బాబు, తొట్టంబేడు మండలం తెలుగుదేశం పార్టీ టిఎన్‌టియుసి అధ్యక్షులు చింత గింజల సునీల్ తదితరులు పాల్గొన్నారు.

బిసిలకు సముచిత స్థానం ఇచ్చే పార్టీ టిడిపినే - ఎమ్మెల్యే బొజ్జల

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: బీసీ లకు పదవులు కట్టబెట్టి వారికి సముచితంగా గౌరవించే పార్టీ కేవలం తెలుగుదేశం పార్టీ మాత్రమేనని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి అన్నారు. బీసీ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నర్సింహ యాదవ్ పదవీ బాధ్యతలు చేపట్టి తిరుపతికి విచ్చేసిన సందర్భంగా వారి అభిమానులు, పార్టీ కార్యకర్తలు భారీ ర్యాలీనిర్వహించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నరసింహయాదవ్‌ను అభినందించి ఘనంగా సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ బీసీలకు పదవులు కట్టబెట్టి వారికి సముచితంగా గౌరవించే పార్టీ కేవలం తెలుగుదేశం పార్టీ మాత్రమేని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో బిసిలకు న్యాయం జరుగుతుందని తెలిపారు.

ఘనంగా బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

విశాలాంధ్ర -చిత్తూరు: చిత్తూరు నగరంలోని కోదండ రామాలయ వార్షిక బ్రహ్మోత్సవాలకు శుక్రవారం సాయంత్రం సాంప్రదాయబద్ధంగా వేదపండితుల మంత్రోచ్చారణలమధ్య ఘనంగా అంకురార్పణ వేడుకలు జరిగాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని శోభాయ మానంగా తీర్చిదిద్దారు. భక్తులు సౌకర్యార్థం ప్రత్యేక క్యూ లైన్ లను ఏర్పాటు చేశారు. ఆరో తేదీన ఆలయంలో శ్రీరామ నవమి వేడుకలు, 7న గరుడ వాహనం, 11 న రథోత్సవం, 14న సీతారామ కళ్యాణం, పురుషపల్లి సేవ, 15న ధ్వజ అవరోహణతో ఈ బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. ఈ బ్రహ్మోత్సవ సందర్భంగా ఆలయ సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

కాణిపాక వినాయక స్వామిని దర్శించుకున్న ఏపీ హైకోర్టు న్యాయమూర్తి

విశాలాంధ్ర - పూతలపట్టు: కాణిపాక వినాయక స్వామిని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవి చీమలపాటి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి తీర్థప్రసాదాలు శేష వస్త్రము చిత్రపటాన్ని అందజేసి దేవస్థానం ఈవో పెంచిన కిషోర్ ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో రవీంద్రబాబు, సూపర్డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, ఐరాల ఎమ్మార్వో కాణిపాకం ఎస్సై, చిత్తూర్ కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన విద్యార్థులకు ఆపన్నహస్తం అందించిన కెఈసి బృందం

విశాలాంధ్ర - కుప్పం: కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ లో బి.టెక్ నాల్గవ సంవత్సరం చదువుచున్న ఈసిఈ విభాగానికి చెందిన విద్యార్థులు పి .లోకేష్, ఎస్ డి చందు లుఇటీవల జరిగిన రోడ్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడడం జరిగింది. లోకేష్, ఎఎంసి హాస్పిటల్ జయ నగర్, బెంగళూరు నందు, చందు, మెడిటేట్ మల్టీ స్పెషలిటీ హాస్పిటల్, తుముకూరు రోడ్, బెంగళూరు నందు చేరి వైద్య చికిత్స తీసుకోనుచున్నారు. వీరి వైద్య ఖర్చుల కొరకు సుమారు ఆరు లక్షలవరకు ఖర్చు చేయడం జరిగింది. వీరిని ఆదుకోవడానికి కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు, అధ్యాపకులు, కళాశాల మేనేజిమెంట్కలసి సుమారు 1,70,225 రూపాయలు విరాళంగా సేకరించడం జరిగింది. ఇందులో పి .లోకేష్ కు 1,00,150 రూపాయలు, ఎస్‌డి చందుకు 70,105 రూపాయలను విద్యాసంస్థల ఛైర్మన్ బిసి నాగరాజ, వైస్ ఛైర్మన్ ఎన్.సునీల్ రాజ్ విద్యార్థుల తల్లిదండ్రులకు చెక్ రూపములో అందజేసి విద్యార్థులు త్వరగా కోలుకొంటారనే ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపాల్డా ఎస్.సుధాకర బాబు, వైస్-ప్రిన్సిపాల్ డా.భాస్కరన్, ఆర్అండ్‌డి డైరెక్టర్ కోదండరామయ్య, విభాగాధిపతులు, పిఆర్ఓ ప్రవీణ్‌కుమార్, అధ్యాపకుల, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫైలేరియా బాధితులకు చేయూత

జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్

విశాలాంధ్ర - గుడిపాల: మండల కేంద్రం లోని గుడిపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్ శుక్రవారం తనిఖీ చేశారు ఈ సందర్భంగా గుడిపాల పీహెచ్సీ పరిధిలో ఫైలేరియాతో బాధపడుతున్న 47 మంది బాధితులకు ప్రభుత్వం చేయూత అందిస్తుందని వేణుగో పాల్ తెలిపారు అనంతరం ప్రభుత్వ అం దించిన ప్లాస్టిక్ డబ్బా టవల్ సోప్ ఆయింట్మెంట్ మగ్గు తదితర వస్తువులను బాధితులకు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి శుక్రవారం గ్రామాలలో డ్రైడే పాటించే విధంగా చర్యలు చేపట్టాలని తద్వారా దోమల వ్యాప్తిని అరిక ట్టడం ద్వారా వ్యాధుల బారిన పడకుండా రక్షణ పొందవచ్చు అన్నారు కార్యక్రమంలో గుడిపాల పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ సంధ్య శివసుబ్రహ్మణ్యం సబ్ యూనిట్ ఆఫీసర్ నారాయణ విజయ తదితరులు పాల్గొన్నారు.

పాకాల బార్ - అసోసియేషన్ అధ్యక్షులుగా గురుస్వామి నాయుడు

విశాలాంధ్ర - పాకాల: పాకాల మండలంలోని పాకాల జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో బార్ - అసోసియేషన్ ఎన్నికలు శుక్రవారం నిర్వహించారు. ఈ ఎన్నికలో సీనియర్ న్యాయవాది జి.గురుస్వామి నాయుడు అధ్యక్షుడిగా ఉపాధ్యక్షుడు బి.చిన్నరెడ్డప్ప నాయుడు, కార్యదర్శి జి.చంద్రమోహన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. పాకాల బార్ అసోసియేషన్ ఎన్నికలో ఏకగ్రీవంగా ఎన్నికైన వారికి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గురుస్వామి నాయుడు, చిన్నరెడ్డప్ప నాయుడులు, చంద్ర మోహన్ మాట్లాడుతూ తమను బార్ అసోసి

యేషన్ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, కార్యదర్శిగా ఎన్నుకున్న న్యాయవాదులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో అసోసియేషన్ అభివృద్ధికి పాటు పడతామన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

బహిరంగంగా మద్యం సేవిస్తే చర్యలు

- అర్బన్ సీఐ గోపి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: బహిరంగ మద్యపానం చేస్తే చర్యలు తప్పవని శ్రీకాళహస్తి 1వ పట్టణ సీఐ గోపి అన్నారు. పట్టణంలోని తుఫాన్ సెంటర్‌లో శుక్రవారం హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా చట్టవ్యతిరేక కార్యాకలాపాలకు ప్పాలడితేచర్యలు తీసుకుంటామన్నారు. బహిరంగ మద్యపానం వల్ల జరిగే వాటిపై ప్రజలకు వివరించారు.

మినీ గోకులం షెడ్లపై విచారణ

విశాలాంధ్ర- ఓజిలి: మండల కేంద్రమైన ఓజిలిలో శుక్రవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై 17వ విడత తిరుపతి పిడి శ్రీనివాస ప్రసాద్ ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కురుగొండ గ్రామానికి చెందిన రైతులు భాస్కర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డిలు మేము మినీ గోకులం పశువుల షెడ్లు నిర్మించుకున్నామని సక్రమంగా బిల్లులు రాలేదని పీడీకు ఫిర్యాదు చేయగా ఆయన స్పందిస్తూ మళ్లీ విచారణ చేయాలని ఏపీ డి ఓ కు ఆదేశాలు జారీ చేశారు. ఉపాధిలో అవకతవకలకు పాల్పడిన టెక్నికల్ అసిస్టెంట్ మహేష్, మరొక ఫీల్డ్ అసిస్టెంట్ ను సస్పెండ్ చేస్తున్నట్లు పిడి శ్రీనివాస ప్రసాద్ మీడియాకు తెలియజేశారు అదేవిధంగా వెంకటరెడ్డి పాలెం లో ఉపాధి రికార్డులు కనిపించకపోవడంపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఎంపీడీవోకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, ఏపీవో చిన్నయ్య, ఫీల్డ్ అసిస్టెంట్లు ,మండల ప్రజలు తదితరులున్నారు.

ఎన్‌బికెఆర్ ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకురాలికి డాక్టరేట్

విశాలాంధ్ర - కోట: కోట మండలం విద్యానగర్ ఎన్.బి.కే.ఆర్ ఇంజనీరింగ్ కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న యరమల.శ్రావణికి "ఇన్వెస్టిగేషన్ ఆన్ ది క్యారెక్టర్ స్టిక్స్ ఆఫ్ రేర్‌ఎర్త్ మెటల్ సీరియంఅక్సైడ్ డోప్డ్ జిర్కోనియాటఫ్అండ్ అల్యూమినా సిరామిక్ కాంపోజిట్స్" అనే అంశంపై అన్నా యూనివర్సిటీ రీజనల్ క్యాంపస్,కోయంబత్తూరు, సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా కె.రాజు,డా పి.గణేశన్,ప్రొఫెసర్ ఈశ్వరి ఇంజనీరింగ్ కాలేజ్ కోయం బత్తూరు,డా వి.మోహనవేల్,ప్రొఫెసర్ భారత ఇనిస్టూట్ ఆఫ్ హైర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ చెన్నై ల పర్యవేక్షణలో చేసిన పరిశోధనలకు గానూ సెంటర్ ఫర్ రీసెర్చ్ అన్నాయూనివర్సిటీ చెన్నై డాక్టరేట్ ను ప్రదానం చేసింది.ఈసందర్భంగా కళాశాల డైరెక్టర్ డా వి.విజయ కుమార్ రెడ్డి,మెకానికల్ విభాగాధిపతి డా సిహెచ్.విక్రమ్ కుమార్, ప్రొఫెసర్ డా యమ్. శ్రీనివాసులు తదితరులు ఆమెను అభినందించారు.

ముగిసిన శ్రీ కోదండరామ స్వామివారి బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర - తిరుపతి: శ్రీ కోదండరామ స్వామివారి ఆలయంలో తొమ్మిది రోజుల పాటు జరిగిన వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం రాత్రి ధ్వజావరోహణంతో ముగిశాయి.రాత్రి 8.30 గంటలకు ధ్వజావరోహణ ఘట్టం నిర్వహించారు. గరుడ పటాన్ని అవతనం చేశారు. బ్రహ్మోత్సవాలలో పాలు పంచుకునే వారు సమస్త పాపవిముక్తులై, ధనధాన్య సమృద్ధితో తులతూగుతారని ఐతిహ్యం. విషమృత్యు నాశనం, రాజ్యపదవులవంటి సకల శ్రేయస్సులు పొందుతారని విశ్వాసం .ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో నాగరత్న, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సురేష్ పాల్గొన్నారు.

డివిజనల్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ మెంబర్ గా ఎమ్మెల్సీ భరత్

విశాలాంధ్ర - కుప్పం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ సెక్రెటరీ జనరల్ సిఫార్సు మేరకు హుబ్లీ డివిజన్ యొక్క డివిజనల్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ మెంబర్ గా ప్రాతినిధ్యం వహించడానికి వైకాపా కుప్పం ఇంచార్జ్, ఎమ్మెల్సీ కె ఆర్ జె భరత్ ను నామినేట్ చేస్తునట్లు సౌత్ వెస్ట్రన్ రైల్వే డివిజనల్ కమర్షియల్ మేనేజర్ లేఖ రూపంలో ప్రకటించారు. 16.08.2024 నుండి 15.08.2026 వరకు రెండు సంవత్సరాలు హుబ్లీ డివిజన్ యొక్క డివిజనల్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ మెంబర్ గా కొనసాగనున్నట్టు లేఖలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కె ఆర్ జె భరత్ కు పార్టీ శ్రేణులు సుభాకాంక్షలు తెలిపారు.

ప్రకృతి వ్యవసాయం పై దృష్టి సారించాలి

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని వెలుగు కార్యాలయంలో గూడూరు , చిలకూరు మండలంలోని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వ్యవసాయ శాఖ ఉద్యాన శాఖ అనుబంధ శాఖలతో ప్రకృతి వ్యవసాయ ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ కె. ఏ . పి - 2025 ప్రణాళిక పైన కన్వర్జెన్సీ సమావేశం ను ఏ.డి. ఏ గోపి నాయక్ఆధ్వర్యంలో నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి రైతు కూడా ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటిస్తూ వారి జీవనోపాదుల కోసం మహిళా సంఘాల ద్వారా రైతులు ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ చేసుకునే ప్రణాళిక పై దృష్టి సారించాలన్నారు. ప్రకృతి వ్యవసాయ జిల్లా మార్కెటింగ్ అధికారి మధు మాట్లాడుతూ , ప్రిమాన్సున్ డ్రైసోయింగ్ నవధాన్యాల సాగు గురించి అవగాహన కల్పించడం జరిగింది .ప్రతి రైతు కూడా తమ పొలంలో నవధాన్యాల సాగు కచ్చితంగా చేయాలని దీని ద్వారా భూమి సారవంతమై ఎక్కువ దిగుబడి రావడానికి అవకాశం ఉంటుందని ప్రతి రైతు కూడా ఈ నవధాన్యాల సాగు కచ్చితంగా చేయాలని సూచించారు. పి.ఎం.డి.ఎస్‌ను రైతులందరికీ తెలియజే యడం కోసం గ్రామంలో ఒక క్యాంపియన్ మోడల్ లో ర్యాలీ నిర్వహించి ప్రతి రైతుకు పిఎండిఎ పైన అవగాహన కల్పించి వారికి ఉన్న పొలంలో ప్రకృతి వ్యవసాయంలో వెయ్యబోయే పంటలకు కావలసినటువంటి ఇనుపుట్స్ వాటిని ఎలా సమకూర్చుకోవాలన్నారు. పండించినటువంటి పంటలను ఏ విధంగా మార్కెటింగ్ చేసుకోవాలి అన్న వాటిపైన ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ లో ప్లానింగ్ చేసుకోవాలన్నారు.అనంతరం ఏ.పి.ఎం బుజ్జమ్మ మాట్లాడుతూ ఎస్.హెచ్.జి వారీగా తయారు చేసుకున్న ఈ ప్లాన్ ప్రకారం అమలు జరిగే విధంగా ఆ గ్రామైక్య సంఘాల అధ్యక్షులు బాధ్యత తీసుకొని అమలు జరిగే విధంగా వారి మీటింగ్ లో చర్చించి ప్రణాళిక ప్రకారం అమలయ్యే విధంగా చూడాలనిజరిగింది. ఈ కార్యక్రమంలో ఏ.డి. ఏ గోపి నాయక్, ఏవోలు, రమేష్ . చెంచు రెడ్డి భవాని , ఏ.సి. మురళి ,గూడూరు ఏ.పి.ఎం బుజ్జమ్మ , రత్నయ్య సీసీ లు తిరుమల, పెంచలయ్య యూనిట్ ఇంచార్జి మనోహార్ రెడ్డి , పూర్ణిమ,. ప్రమీల నారాయణమ్మ, ధనుంజయ పాల్గొన్నారు.

నిల్వ ఉంచిన ఆహారం తీసుకున్న

అనాధాశ్రమ పిల్లలకు అస్వస్థత

విశాలాంధ్ర-చిల్లకూరు: మండలకేంద్రం చిల్లకూరు లోని డేనియల్ అనాధాశ్రమం లోని విధ్యార్థులు శుక్రవారం రాత్రి తీసుకుని వచ్చిన ఆహారపధార్థాలను, ఉదయం టిఫిన్ గానిర్వాహకులు ఆ పదార్థాలను వడ్డించడం జరిగింది. అల్పాహారం తిన్న విధ్యార్థులు వాంతులు తదితర ఇబ్బందులకు గురికావడంతో హుటాహుటిన చిల్లకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. వైద్యులు అరాఫత్ వారి టీం, ప్రాథమిక అత్యసర వైద్యం అందించారు. మెరుగైన చికిత్స నిమిత్తం గూడూరు ఏరియా ఆసుపత్రికి నలుగురు ని తరలించారు. ప్రస్తుతం అందరూ ప్రమాదం నుంచి బయట పడ్డారు. సబ్-కలెక్టర్ రాఘవేంద్ర మీనా పిల్లలను పరామర్శించారు. తగు చర్యలు వేగంగా తీసుకోవాలని వైద్యులకు సూచించారు. మండల విద్యాశాఖాధికారి మహమ్మద్ రవూఫ్ మాట్లాడుతూపిల్లలు అందరూ ప్రమాదకర పరిస్థితి నుండి కోలుకొని ఆరోగ్యం గా ఉన్నారని , కొద్దిగా పెరుగన్నం ఆహారం గా ఇవ్వాలని వైద్యులు సూచించడంతో, ఇవ్వడం జరిగిందని తెలిపారు. నిర్వాహకులకు ఇలాంటి పొరపాటు జరగకుండా భవిష్యత్తు లో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి అని కఠినంగా హెచ్చరించడం జరిగింది అని అన్నారు. ప్రథమ తప్పు గా భావించి కొంత సంయమనంతో వ్యవహరించినట్టు చెపుతూ జరిగిన ఉదంతం అంతా నివేదిక రూపంలో ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుని వెళ్తామన్నారు.

ఘనంగా స్వర నివాళి

విశాలాంధ్ర - పుత్తూరు : పుత్తూరు పట్టణంలోని శ్రీ కామాక్షి శ్రీ సదాశివేశ్వ రాలయ ప్రాంగణంలో వెలసి ఉండు శ్రీకృష్ణ మందిరం (గీతా సేవా సమాజం) లో అపర అన్నమయ్యగా జగత్ ప్రసిద్ధులైన కీర్తిశేషులు గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ వైకుంఠ ప్రాప్తి సందర్భంగా శుక్రవారం సాయంత్రం సుభాషిని హాస్పిటల్ వారి సహకారంతో రేణుక, నాగభూషణం వారి బృందంచే అన్నమయ్య సంకీర్తనలతో ఘనంగా స్వర నివాళి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గీతా సేవ సమాజ సభ్యులు పుత్తూరు పట్టణ పుర ప్రజలు, మహిళలు పాల్గొని అన్నమయ్య సంకీర్తనలను ఆస్వాదించారు.

శాస్త్రోక్తంగా ద్వజస్థంభ సంప్రోక్షణ

డిప్యూటీఈవో శ్రీవాణి ఆలయ అధికారి శివకుమార్

విశాలాంధ్ర - పుత్తూరు : వడమాలపేట మండలంలోని అప్పలాయగుంటలో వెలసిన శ్రీప్రసన్న వెంకటేశ్వర. స్వామి.ఆలయంలో జరుగుతున్న ద్వజస్థంభ సంప్రోక్షణ శుక్రవారం పూర్ణాహుతితో ముగిసింది. శుక్రవారం సుప్రభాతసేవతో మేల్కొలిపి తోమాలసేవ,అర్చన, కొలువు నిర్వహించారు. శ్రీవారితో పాటు అమ్మవార్లకు అభిషేకం నిర్వహించారు. అనంతరం ఉభయ దేవేరులతో స్వామి వారి ఉత్సవ విగ్రహాలను విశేషంగా అలంకరించి యాగశాలకు వెంచేపు చేశారు. ఆలయ ప్రధాన. అర్చకులు. సూర్యకుమారాచార్యులు ఆధ్వర్యంలో వేదమంత్రాలతో వైదిక కార్యక్రమాల అనంతరం 9 గంటల 10 గంటల మధ్య పూర్ణాహుతి నిర్వహించారు. ఆలయ ఆవరణలో కుంభ ప్రదక్షణ చేస్తూ ద్వజస్థంభానికి నివేదన సమర్పణ గావించి విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో శ్రీవాణి, ఆలయ అధికారి శివకుమార్, జూనియర్ అసిస్టెంట్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి

ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్

విశాలాంధ్ర - పుత్తూరు : రైతుల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ అన్నారు. శుక్రవారం వడమాలపేట మండలంలోని ఎనమల పాలెంలో వరి ధాన్యం సేకరణ కేంద్రంను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర కల్పించి, వారి సంక్షేమం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.రైతు పండించిన వరి కు గిట్టుబాటు ధర కల్పించడం కోసం ధాన్యం సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

దేశాభివృద్ధిలో మహిళా సంఘాల పాత్ర కీలకం

- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

విశాలాంధ్ర - చిత్తూరు: దేశాభివృద్ధిలో స్వయం సహాయక సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు. ఈ నేపథ్యంలోనే.. మహిళా సాధికారతే లక్ష్యం గా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఢిల్లీ పార్లమెంటులో జరుగుతున్న బడ్జెట్ సమావేశాలకు హాజరైన చిత్తూరు ఎంపీశుక్రవారం లోక్ సభలో ప్రశ్నోత్తరాల సమయంలో స్వయం సహాయక సంఘాలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలు, ఉపాధి అవకాశాలు దేశాభివృద్ధిలో స్వయం సహాయక పొదుపు సంఘాలు పోషిస్తున్న కీలక పాత్ర..గత ఐదేండ్లతో పాటు ఈ సంవత్సరానికి సంబంధించిన వివరాలను కేంద్ర పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ మంత్రి తోహన్ సాహును అడిగి తెలుసుకునే ప్రయత్నం చేసారు. దీనికి సంబంధిత శాఖ సానుకూలంగా స్పందించడమే కాకుండా తాను కోరిన అంశానికి సంబంధించి వివరాలను కూడా లిఖిత పూర్వకంగా అందజేసినట్లు వెల్లడించారు. స్వయం సహాయక పొదుపు సంఘాల మహిళలను అన్ని రకాల ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం దృఢ సంకల్పంతో పనిచేస్తుందని ఆయన తెలియజేశారు. మరీ ముఖ్య ంగా ఆంధ్రప్రదేశ్కు అధిక ప్రాధాన్యత ఇస్తూ.. మహిళలను మహరా ణులుగా చేయడమే లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు. అన్ని రకాల రాణిస్తూ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ సమాజంలో తామేంటో రుజువు చేస్తున్న స్వయం సహాయక పొదుపు సంఘాల ద్వారా భారత సంస్కృతి, సాంప్రదాయాలను ప్రపంచానికి పరిచయం చేయాలనే ధ్యేయంతో పనిచేస్తాం దన్నారు. ఇందుకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం మహిళల శ్రేయస్సు కోసం సంస్కరణలు తీసుకొచ్చి చేయూతని స్తోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మానసపుత్రికగా కొనియాడ బడుతున్న స్వయం సహాయక సంఘాలకు ఏపీ ప్రభుత్వం అధిక ప్రాధాన్య ఇస్తున్నదని, కేంద్రం ప్రభుత్వం ఈ బడ్జెట్లో ఈ సంఘాలకు కెటాయింపులు ఇవ్వడం ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సితారామన్ చిత్తశుద్ధికి నిదర్శనమని తెలిపారు.

ఎండ తీవ్రత, వడ గాలులకు ప్రజలు గురికాకుండా

ప్రత్యేక ప్రణాళికలు చేపట్టాలి : డిఆర్ఓ

విశాలాంధ్ర- తిరుపతి : జిల్లాలో ఎండ తీవ్రత, వడగాలులకు ప్రజలు గురికాకుండా కార్యాచరణ ప్రణాళికలు చేపట్టాలి అని సంబంధిత అధికారులను డిఆర్ఓ నరసింహులు ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు హీట్ వేవ్స్ కు సంబంధించి చేపట్టవలసిన మందస్తు జాగ్రత్తలపై తాసిల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత జిల్లా అధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ప్రజలు ఎండ తీవ్రత, వడ గాలులకు గురికాకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు చేపట్టాలి అని తెలిపారు. ఎండలు పెరుగుతున్నందు వలన ప్రతి ఒక్కరు వడదెబ్బ తగలకుండా తగినన్ని జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఇంటిపట్టునే ఉండాలని అవసర నిమిత్తం బయటకు వెళ్ళినప్పుడు గొడుగు, టోపీ, తలపాగా రక్షణగా ధరించాలని అన్నారు. తెలుపు రంగు కాటన్ వస్త్రాలు ధరించడం మరియు కళ్లు రక్షణ కోసం సన్ గ్లాసెస్ లు ఉపయోగించాలని తెలిపారు. ఎండలో నుంచి ఇంటికి వచ్చిన వెంటనే ద్రవపదార్థాలు పండ్ల రసాలు, ఉప్పు కలిపిన మజ్జిగ, ఓఆర్ఎస్ వంటివి అధికంగా తీసుకోవాలని అన్నారు. నీరసం కళ్ళు తిరగడం, తల తిరుగుట వాంతులు ఇతర అనారోగ్య సమస్యలు ఉన్న ఎడల అటువంటివారిని చల్లటి ప్రదేశాల్లో ఉంచి తడిబట్టతో శరీరాన్ని బాగా తుడిచి ప్రథమ చికిత్స చేయాలని తెలిపారు. వడదెబ్బకు గురైన వారు సాధారణ స్థితికి

రాని వారిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని తెలిపారు. ముఖ్యంగా బాలింతలు, చిన్నారులు, వృద్ధులు, గర్భిణీలు, దీర్ఘకాలిక రోగాలతో బాధపడేవారు వడదెబ్బకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పశువులకు పశు గ్రాసం కొరత లేకుండా చూడాలని తెలిపారు. నీటి కొరత లేకుండా ప్రతి ఒక్కరికి త్రాగునీరు అందించాలని అవసరమైతే ప్రత్యేకంగా ట్యాంకర్లు నింపి ప్రజల దాహాన్ని తీర్చాలని తెలిపారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు అన్నిటిని నీటి తో నింపి ఉంచుకో వాలన్నారు. వాటర్ పైప్ లైన్ లు లీకేజీ లేకుండా ఎప్పటికప్పుడు సరిచూసుకొని నీటి కొరత లేకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి అన్నారు. అవసరమైన అన్ని ప్రదేశాలలో చలివేంద్రాలు, మజ్జిగ ఏర్పాటు చేయడం పంచాయ తీరాజ్ శాఖ వారు చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారిని సుశీల దేవి, జెడ్పీ డిప్యూటీ సి ఈ ఓ జుబేదా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బాలకృష్ణ నాయక్, జిల్లా అగ్నిమాపక అధికారి రమణయ్య, ఆర్డబ్ల్యూఎస్ అధికారి విజయ్ కుమార్, పశుసంవర్ధక శాఖ అధికారి రవికుమార్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి వసంత భాయి పాల్గొన్నారు.

గదుల పరిశుభ్రత, కేటాయింపు కోసం సిబ్బందికి ప్రత్యేక యాప్

శ్రీవారి భక్తులకు అందుతున్న సేవలు, భక్తుల సూచనలపై ఈవో సమీక్ష

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : కలియుగ దైవం శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులకు కల్పిస్తున్న సేవలు, భక్తుల నుండి వస్తున్న సూచనలు , ఫిర్యాదులపై టిటిడి ఈవో జే. శ్యామల రావు సమీక్ష నిర్వహించారు. శుక్రవారం టిటిడి పరిపాలన భవనంలో అదనపు ఈవోసిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో వి. వీరబ్రహ్మం, ఇంఛార్జీ సీవీఎస్వో వి. హర్షవర్ధన్ రాజులతో కలసి పలు శాఖల అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు కల్పించే సౌకర్యాలు సంతృప్తికరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సర్వదర్శనం, ప్రత్యేక ప్రవేశ దర్శనం క్యూలైన్లలో భక్తులకు అందుతున్న అన్నప్రసాదాలు, పాలు, తాగునీరు పంపిణీలో భక్తుల నుండి ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరించి సమగ్ర విశ్లేషణాత్మక నివేదిక రూపొందించాలన్నారు. లడ్డూ ప్రసాదాలు పంపిణీ చేసే కౌంటర్ల వద్ద భక్తులకు ఆలస్యం చేయకుండా పంపిణీ చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తిరుమలకు వచ్చే భక్తులకు అందుబాటులో ఉన్న రవాణా సదుపాయాలపై భక్తుల నుండి అభిప్రాయసేకరణ చేపట్టాలని, తద్వారా వారికి మరింతగా మెరుగైన సేవలు అందించవచ్చని సూచించారు. తిరుమలలో రాత్రి వేళల్లో భక్తులకు ఇబ్బందులు లేకుండా ఉచిత బస్సుల సంఖ్యను పెంచాలని సూచించారు. తిరుమలలోని పలు ప్రాంతాలు, కాటేజీలలో పరిశుభ్రతను పెంచేందుకు సిబ్బందికి ప్రత్యేకంగా ఒక యాప్ ను రూపొందించి, ఈ యాప్ పై అవగాహన కల్పించి తద్వారా వచ్చే ఫిర్యాదుల ద్వారా సమస్యలను పరిష్కరించి పరిసరాలు మరింతగా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భక్తులు టిటిడి వసతి గదులను ఎన్ని గంటలకు ఖాళీ చేస్తున్నారు, తిరిగి ఎన్ని గంటలకు గదులను భక్తులకు కేటాయిస్తున్నారనే సమగ్ర సమాచారం తెలిసేలా సిబ్బందికి యాప్ రూపొందించి, సదరు యాప్ పై అవగాహన కల్పించి భక్తులకు గదుల కేటాయింపులో ఆలస్యం చేయకుండా కేటాయించాలని ఆదేశించారు. తిరుపతిలో భక్తులు తమ లగేజీని డిపాజిట్ చేసిన తర్వాత తిరుమలకు సకాలంలో లగేజీని చేర్చి భక్తులకు అందజేసేలా చర్యలు చేపట్టాలన్నారు. శ్రీవారి దర్శనం, వసతి సదుపాయాలు, అన్నప్రసాదాలు, క్యూలైన్లలో సదుపాయాలు, కల్యాణకట్ట, రవాణా, విజిలెన్స్ , పారిశుద్ధ్యం తదితర శాఖలపై ఈవో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో టిటిడి సీఈ టి.వి. సత్యనారాయణ తదితర పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

కాణిపాకంలో జోరు వాన

విశాలాంధ్ర - పూతలపట్టు: చిత్తూరు జిల్లా ఐరాల మండలం లో శుక్రవారం సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం మారింది . ఉదయం నుండి ఎండలు ఎక్కువగా కాయగా ఆ తర్వాత మబ్బులు కమ్మికున్నాయి. కాణిపాకం ఆలయ పరిసరాల్లో సాయంత్రం జోరుగా వర్షం కురిసింది.

టీటీడీకి రెండు మొబైల్ ఫాస్ట్ ఫుడ్ వ్యాన్లు విరాళం

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమల శ్రీవారికి శుక్రవారం బెంగళూరులోని ఎం.ఎస్.రామయ్య విద్యా సంస్థలకు చెందిన ఎం.ఎస్.సుందర్ రామ్ అనే భక్తుడు అన్న ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేసేందుకు రూ.45 లక్షల విలువైన అశోక్ లేల్యాండ్ కంపెనీకి చెందిన రెండు బడా దోస్త్ మొబైల్ ఫాస్ట్ ఫుడ్ వ్యాన్లను విరాళంగా అందించారు. ముందుగా అలయం వద్ద ఈ వాహనానికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వాహనం తాళాలను టీటీడీ అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరికి అందజేశారు. ఈ సందర్భంగా అదనపు ఈవో మీడియాతో మాట్లాడుతూ ఈ అత్యాధునిక వాహనాలు భక్తులకు అన్న ప్రసాదాలు పంపిణీ చేసేందుకు బాగా ఉపయోగపడతాయని చెప్పారు. భక్తుల రద్దీ అధికంగా ఉన్న సమయంలో కూడా క్యూలైన్ల వెంబడి ప్రసాదాలు, తాగునీరు పంపిణీ చేసేందుకు ఉపయుక్తంగా ఉంటాయని తెలిపారు. ఈ వాహనాలతో ఒకేసారి 03వేల మందికి అన్న ప్రసాదాలు పంపిణీ చేయవచ్చన్నారు. ఈరోజు నుండి ఈ వాహనాలను వినియోగించనున్నట్లు వెల్లడించారు. దాతలు ప్రస్తుతం రెండు వాహనాలను విరాళంగా ఇచ్చారని, మరో వాహనం డిజైనింగ్ లో ఉన్నందున త్వరలో అందివ్వనున్నారని తెలియజేశారు. ఈ సందర్భంగా దాతలను అదనపు ఈవో అభినందించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ట్రాన్స్ పోర్ట్ డిపో మేనేజర్ లక్ష్మీ ప్రసన్న, ఇన్ ఛార్జ్ డీఐ హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి ఆలయంలో ఘనంగా ఆరుద్ర పూజలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: ముక్కంటి ఆలయంలో ఆరుద్ర నక్షత్రంపురస్కరించుకుని శుక్రవారం స్వామి అమ్మవార్లు స్వామి అమ్మవార్లు శ్రీకాళహస్తి మండలం ఊరందూరులో వెలసిన శ్రీనీలకంఠేశ్వరస్వామి ఆలయానికి ఉదయం బయలుదేరారు. అందులో భాగంగా ఉదయం ఆలయ అలంకార మండపంలో స్వామి అమ్మవార్లకు విశేష అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. వేదమంత్రాలు, మంగళవాయిద్యాలు, మేళతాళాల నడుమ స్వామి అమ్మవార్లను చప్పరాలపై అధిష్టింపచేశారు. అనంతరం ఊరేగింపుగా స్వామి అమ్మవార్లు ఊరందూరు నీలకంఠేశ్వరాలయానికి చేరుకున్నారు. అక్కడ పూజల అనంతరం స్వామి అమ్మవార్లు తిరిగి పానగల్, అగ్రహారం, సన్నిధివీధి, నాలుగు మాడవీధుల గుండా ఆలయానికి చేరుకున్నారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.